

# జగనాసుర వధ

## ఎందుకు?

పేద ప్రజలకు సామాజిక భద్రత కల్పించటం నేటి యుగపు ప్రభుత్వాల ప్రధాన బాధ్యత. స్వాతంత్ర్యానంతరం మన దేశంలో ఈ బాధ్యతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముక్తసరిగా నిర్వహించేవి. పేదలను కేవలం రాజకీయ ఓటు బ్యాంకులుగా మాత్రమే చూసేవారు. రాష్ట్ర రాజకీయ యవనికపై స్వర్గీయ ఎన్టీరామారావు గారు ముఖ్యమంత్రి అయ్యాక సంక్షేమ పాలనలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమైంది. నెలవారీ పింఛన్లు, పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం, ఉచిత వస్త్రాల పంపిణీ, రూ.2కే కిలో బియ్యం వంటి పలు విశిష్టమైన పథకాల అమలుతో దేశానికే ఆదర్శమయ్యారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ పథకాల అమలును కొనసాగిస్తూ.. పేదల ఆత్మగౌరవానికి అవసరమైన సౌకర్యాలు, సాధికారతకు విశిష్టమైన చర్యలు చేపట్టారు. గత ఐదేళ్లుగా సాగుతున్న జగన్‌రెడ్డి పాలన దీనికి పూర్తి భిన్నంగా సాగింది. బటన్ నొక్కుడు అంటూ పేదలను పలు విధాలుగా మోసం చేశారు. అసమర్థ పాలనతో పేదల సంక్షేమం కూడా పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోయింది. జగన్ బటన్ నొక్కిన మేరకే ఇంకా రూ.15 వేల కోట్లు పేదలకు అందాల్సివుంది. పథకాలు నిరుపయోగాలయ్యాయి. అభివృద్ధికి పాతర వేసి ప్రజల నిత్యం పేదరికంలో మగ్గాలన్నది జగన్‌రెడ్డి రాజకీయ కుట్ర.

పేదల సంక్షేమం గాడిలో పడాలంటే, వారిలో ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసాలు ప్రతిష్ఠాపితమవ్వాలంటే జగనాసుర వధ జరగాలి. అందుకు ముహూర్తం మే 13. పేదలు ఆలోచించాలి.. చేయి చేయి కలిపి కదం తొక్కాలి.

ఇక మిగిలింది 14 రోజులే!





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## నేడు దెందులూరు, తెనాలిలో చంద్రబాబు ప్రజాగళం సభలు

అమరావతి(చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు మంగళవారం తెనాలి, దెందులూరు నియోజకవర్గాల్లో జరిగే ప్రజాగళం సభల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.20కి ఉండవల్లి నివాసం నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి ఏలూరు జిల్లా దెందులూరు చేరుకుంటారు. 3 గంటల నుండి సాయంత్రం 4.30 వరకు దెందులూరులోని ఎన్టీఆర్ విగ్రహం సెంటర్‌లో జరిగే బహిరంగసభలో పాల్గొంటారు. తరువాత హెలికాప్టర్‌లో బయలుదేరి గుంటూరు జిల్లా తెనాలి చేరుకుంటారు. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 7.30 వరకు తెనాలి మార్కెట్ సెంటర్‌లో జరిగే సభలో పాల్గొంటారు.

# నందికొట్కూరు దెబ్బకు వైసీపీ గుండె పగలాలి!



- జన ప్రభంజనమే కూటమి విజయ సంకేతం
- ఇక్కడి విజయంతో కొత్త చరిత్ర రాస్తున్నాం
- వైసీపీ పాలనలో ప్రజలు బతుకులు ఛిద్రం
- రాయలసీమకు జగన్ చేసిందేమీ లేదు..
- జగన్‌కు తెలిసిందల్లా నొక్కుడు.. బొక్కుడు
- అన్నివర్గాల సంక్షేమం.. కూటమి లక్ష్యం
- నందికొట్కూరు ఆడబిడ్డను ఢిల్లీకి పంపుదాం
- ప్రజలు గెలవాలి.. రాష్ట్రం గెలవాలి.. కూటమి గెలవాలి
- జనప్రభంజన ప్రజాగళంలో చంద్రబాబు పిలుపు

3

## దోపిడీల్లోనే అభివృద్ధి.. రాష్ట్రం మాఫియాల మయం

- పిఠాపురం రోడ్‌షోలో పవన్

5

## అది భూములు భక్షించే చట్టం

మండిపడ్డ టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి జీవీ రెడ్డి

12

## సంపద సృష్టికి ట్రేడ్‌మార్క్ చంద్రబాబు

జగన్ విమర్శలు అర్థరహితమని మండిపడ్డ టీడీపీ నేత విజయ్ కుమార్

12

## పింఛన్ల పంపిణీలో ప్రభుత్వం కుట్ర!!

2 లో

## వైసీపీకి మూడింది!

దోన్ ప్రజాగళం సభలో నారా చంద్రబాబు ఉద్ఘాటన

6 లో

### 89 కౌంట్‌డౌన్ కామెంట్రీ



చంద్రబాబును నమ్మడమంటే కొండచిలువ నోట్లో తలపెట్టడమేనని జగన్‌రెడ్డి పైత్యపు చమత్కారం వినిపించారు. బాబును గెలిపిస్తే తనుపెట్టిన పథకాలన్నీ 'గోవిందా గోవిందా' అంటూ చేసిన వ్యాఖ్యలు వైసీపీకి బూమరాంగ్ అయ్యే పరిస్థితే కనిపిస్తోంది...

*జగనన్న నోటినుంచి*
*గోవిందా.. గోవిందా!*
*రాజకీయ బతుకంతా*
*గురివిందా.. గురివిందా!*

*ముప్పొద్దుల మీటింగులా*
*బాబుపైన.. పంచులే!*
*ఓటర్లను మభ్యపెట్ట*
*విప్పుతుండు సంచులె!!*

*కాలమంత కూటమిదే*
*వెలుగుతోంది ఉషస్సులా!*
*తలకిందుల తపస్సుతో*
*వైకాపా తమస్సులా!!*

*తలతిక్కల తింగరోడి*
*తైతక్కలు -చెల్లవుగా*
*అహంబావి తలపొగరును*
*జనమంతా.. దించునుగా?*

-మహాదేవ

## వైసీపీ నాయకులకు తెలిసింది రౌడీయిజం, దుష్ప్రచారమే!

- అహర్నిశలు కష్టపడి మంగళగిరి రూపురేఖలు మారుస్తా
- ఆటోడ్రైవర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకుంటాం
- నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో నారా లోకేష్



- వివరాలు 8 పేజీలో..



## టీడీపీ ఆవిర్భావంతోనే మహిళా సాధికారతకు బాటలు

- మహిళలకు ఆర్థిక చేయూత అందించేందుకే స్త్రీ శక్తి
- మంగళగిరిని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దడమే లోకేష్ లక్ష్యం
- స్త్రీ శక్తి, మహిళా మిత్ర, డ్వాక్రా మహిళలతో నారా బ్రాహ్మణి

9

## ప్రజల ఆస్తులు కొట్టేయడానికే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్!

- జగన్ వద్ద ఒరిజినల్ పత్రాలు, ప్రజలకు జిరాక్స్ పత్రాలు
- రచ్చబండ కార్యక్రమంలో లోకేష్ ధ్వజం

10

## పింఛన్లపై సీఎస్ జగన్నాటకం

బ్యాంకు ఖాతాల్లో పింఛన్ల పంపిణీ నిర్ణయంపై సీఈఓకు టీడీపీ నేతల ఫిర్యాదు

13

## నేటి అవసరాలు - రేపటి ఆకాంక్షలు నెరవేర్చటమే లక్ష్యం

# ఎన్డీఏ కూటమి మేనిఫెస్టో నేడే విడుదల

11 లో

చైతన్యరథం

## పింఛన్ల పంపిణీలో

# ప్రభుత్వం కుట్ర!!

- సరిపడా సిబ్బందివున్నా ఇంటివద్దే ఎందుకివ్వరు?
- ఎన్నికల కమిషన్ ఆదేశాలపై అంత నిర్లక్ష్యమా?
- లబ్దిదారులను ఎండల్లో తిప్పి ప్రాణం తీస్తారా?
- పేదల ప్రాణాలతో రాజకీయం సిగ్గుచేటు
- జగన్ కుట్రలో కళంకిత అధికార్లూ భాగమే
- 33మంది వృద్ధుల మరణాలకు జగన్‌దే బాధ్యత
- పేదల ఉసురు తగలకపోదు..
- టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఫైర్



గూడూరు/ కోడుమూరు (చైతన్యరథం): ఇంటివద్దే పెన్షన్ పంపిణీకి సరిపడా సిబ్బందివున్నా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. రాష్ట్రంలో 1.26 లక్షల సచివాలయ సిబ్బంది, 15 వేల మంది పంచాయతీ కార్యదర్శులు, 5 వేలమంది వెలుగు సిబ్బంది, 5 వేలమంది వ్యవసాయ సిబ్బంది, 3 వేలమంది హార్టికల్చర్ సిబ్బంది గ్రామస్థాయిలో ఉన్నారని... వీళ్లందరితో పంపిణీ చేయిస్తే ఒక్కొక్కరు 45మంది చొప్పున ఒక్కరోజులో పింఛనులు పంపిణీ చేయొచ్చన్నారు. కర్నూలు జిల్లా గూడూరులో సోమవారం క్యాంప్‌సైట్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ 'సీఎంగా జగన్మోహన్‌రెడ్డి తన బాధ్యతలు విస్మరించారు. జవాబుదారీతనంతో ఉండాల్సిన సీఎం శవరాజకీయాలు చేస్తున్నాడు. ఇంటివద్దే పింఛన్లు పంపిణీ చేయాల్సివున్నా, స్వార్థ ప్రయోజనాలతో ఇవ్వడం కుదరదని చెప్తున్నాడు. వాలంటీర్లతో పెన్షన్ పంపిణీ చేయొద్దని ఎన్నికల సంఘం చెప్పడంతో, జగన్ సర్కారు వితండవాదంతో పెన్షన్ల పంపిణీని రాజకీయం చేస్తోంది' అని చంద్రబాబు దుయ్యబట్టారు. ఏప్రిల్ 1 పింఛన్ల పంపిణీనీ రాద్ధాంతం చేసి వృద్ధులను పదేపదే సచివాలయాల చుట్టూ ఎండల్లో తిప్పించి 33మందిని బలితీసుకున్నారు. అవన్నీ ప్రభుత్వ హత్యలే. వారి ఉసురు ఊరికే పోదని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటి వద్దే పెన్షన్ అందించాలని సీఎస్‌ను కోరితే పట్టించుకోకపోవడం.. వృద్ధులపట్ల జగన్ సర్కారు కనికరాన్ని తేటతెల్లం చేస్తోందని వ్యాఖ్యానించారు.

### జగన్ కుట్రలో అధికారులూ భాగమే..



జగన్ కుట్రలు, కుతంత్రాలను ఆయన మోచేతి నీళ్లు తాగే అధికారులూ అమలు చేస్తున్నారు. 33మంది మరణాల్లో అధికారులూ భాగమయ్యారంటూనే, అదే కుట్రను మరోసారి ప్రయోగిస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్ వచ్చాక ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికల కమిషన్ కింద పని చేయాలని గుర్తు చేశారు. పెన్షన్లు ఇంటి వద్దే పంపిణీ జరిగేలా ఆదేశాలు ఇవ్వాలని సీఎస్, గవర్నర్, ఎన్నికల కమిషన్‌ను కలిసి విజ్ఞప్తి చేశాం. గత ఘటనలు పునరావృతం కాకుండా పంపిణీ చేయాలని ఎన్నికల కమిషన్ కూడా ఆదేశించింది. సచివాలయాల్లో ఇవ్వకుండా నేరుగా ఇంటి వద్దే ఇవ్వొచ్చు. ఇంటి వద్ద పెన్షన్ ఇవ్వాలని ఎన్నికల కమిషన్ చెప్పినా వినకుండా, ఇవ్వడం కుదరదు, ఇళ్లు తెలీవని మొండికేస్తున్నారు. మొన్నటి దాకా లబ్దిదారుల బ్యాంక్ ఖాతా వివరాలు లేవు అని, ఇప్పుడు బ్యాంక్ ఖాతాల్లో వేస్తామని చెప్పడంలోనే ఎలాంటి నీచానికి ఒడిగడుతున్నారో అర్థమవుతుందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. నిజానికి అప్పుడు లేని అకౌంట్లు ఇప్పుడెలా వచ్చాయి? ఆధార్ లింక్ ఉన్న లబ్ధిదారులకు అకౌంట్లో వేసి, మిగతావారికి ఇంటివద్ద ఇస్తామన్నారు. 65,49,000 వేలమంది లబ్ధిదారుల్లో 45.92 లక్షలమంది అకౌంట్లు దొరికాయన్నారు. మిగిలిన వారికి ఇంటికి వెళ్లి ఇస్తామన్నారు. మరి వీళ్ల ఇంటి సమాచారం ఎలా దొరికింది? రాత్రికిరాత్రి కనుక్కొన్నారా? 25 లక్షలమంది అనారోగ్యంతో ఉన్నారు. బ్యాంకుల వద్దకు రాలేరు. అందుకే నేరుగా ఇస్తామని చెప్తున్నారు. అంతమంది అనారోగ్యంతో ఉన్నారని మీకెలా తెలిసింది. ఎప్పుడు తెలుసుకున్నారు? 25 శాతంమందికి అకౌంట్లు లేవు అన్నారు. వీరికి అకౌంట్లు లేవన్న సంగతి మీకెలా తెలుసు? అని నిలదీశారు. అధికారులు బోగస్ రిపోర్టులతో కాలయాపన చేస్తున్నారని, ప్రభుత్వ యంత్రాంగం బాధ్యతాయుతంగా పని చేయాలని చంద్రబాబు సూచించారు.

### వృద్ధుల ప్రాణాలతో రాజకీయాలా?



వృద్ధులకు అకౌంట్లో వేస్తే డబ్బులు పడ్డాయని వారికెలా తెలుస్తుంది? ఎవరు చెప్తారని చంద్రబాబు ప్రశ్నించారు. వృద్ధుల వద్ద సెల్‌ఫోన్లు ఉంటాయా? అని ప్రశ్నిస్తూ.. మొన్న సచివాలయాల చుట్టూ తిప్పారు. ఇప్పుడు అకౌంట్లో వేసి బ్యాంకుల చుట్టూ తిప్పుతారా? బ్యాంకుకు వెళ్లాలంటే కనీసం 5 కి.మీ వెళ్లి తెచ్చుకోవాలి. బ్యాంకు సిబ్బంది లేకుంటే పడిగాపులుకాయాలి. 46 డిగ్రీల ఎండలు కాస్తున్నాయి. మంచినీళ్లు కూడా లేని పరిస్థితి ఉంది. ఈ సమయంలో పండుటాకులను మండుటెండల్లో బ్యాంకుల చుట్టు తిప్పడం సమంజసమా? అని చంద్రబాబు ప్రశ్నించారు. స్లిప్పులు ఇచ్చేందుకు 41,230 మంది బీఎల్వోలుగా పని చేస్తున్నారు. పెన్షన్లు ఇవ్వడానికి బీఎల్వోలను వినియోగించుకుంటే, ఎన్నికల నాటికి స్లిప్పులు ఇవ్వడం కూడా సులభతరమవుతుందని సూచించారు. 13 జరిగే ఎన్నికలకు 1 నుంచే స్లిప్పులిస్తారా? జీతాల రూపంలో ప్రజల డబ్బులు తినే అధికారులు ఒక వ్యక్తి, పార్టీ ప్రయోజనం కోసం పనిచేయడం కూడదు. టెయింటెడ్ అధికారులు ప్రజాస్వామ్యానికే పెద్ద ప్రమాదమని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఇంత అసమర్థతతో ఉన్న మీరు ప్రశాంతంగా ఎన్నికలు ఎలా నిర్వహిస్తారు.? ఓటర్లకు ఏం రక్షణ కల్పిస్తారు? పెన్షన్ల విషయంలో ఎవ్వరికి ఏది జరిగినా, చనిపోయినా ప్రభుత్వ హత్యగానే భావించాల్సి ఉంటుంది. పెన్షన్లు ఇంటింటికీ పంపిణీ చేయడం చేతకాకపోతే విధుల నుంచి తప్పుకుంటే చేతనైన వాళ్లు పంపిణీ చేస్తారు. సీఎస్ కార్యాలయం ముందు ప్రతిపక్షాలు ఎప్పుడైనా ధర్నాలు చేసిన పరిస్థితి ఉందా? ఎన్నిసార్లు డిమాండ్ చేయించుకుంటారు? అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### వృద్ధుల మరణాలకు జగన్‌దే బాధ్యత



పెన్షన్ల పంపిణీ అలస్యానికి జవహర్‌రెడ్డి, ధనుంజయ్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, శశిభూషణ్ బాధ్యత వహించాలి. కోడ్ వచ్చిన తరువాత అధికార యంత్రాంగం సీఎం కింద పని చేయడానికి వీల్లేదు. మొన్న జగన్ మేనిఫెస్టో విడుదల చేసిన రోజు కూడా ఓ అంశంలో 'కరెక్టేనా ధనుంజయ్' అని అడిగారు. ధనుంజయ్‌రెడ్డికి పార్టీ కార్యక్రమాల్లో ఏంపని.? ఒకసారి ఎలక్షన్ కోడ్ వచ్చాక సీఎస్, కలెక్టర్ సీఎం ఆదేశాలను పరిగణలోకి తీసుకోకూడదు. అలా చేస్తే ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్లే. గత నెల ఎంతమందికి పెన్షన్ ఇచ్చారో చెప్పకుండా, ఎంతమంది చనిపోయారో క్లారిటీగా చెప్పారు. ఇంటింటికి పెన్షన్ ఇవ్వండని మేము అడిగాం. ఎన్నికల కమిషన్ అదే చెప్పింది. కుదరదని సీఎస్ ఎలా చెప్తాడు? క్షేత్రస్థాయిలో ఊర్లో ఉండే వ్యక్తే ఊర్లో వారికి పెన్షన్ ఇవ్వొచ్చు. తెల్లవారుజామునే పోటీ పడి పెన్షన్ ఇచ్చామని చెప్పిన మీరు ఇప్పుడెందుకు ఇవ్వరు? అని నిలదీశారు. పెన్షన్ల కోసం సచివాలయాల చుట్టూ తిరిగి చనిపోయిన వారికి పరిహారంగా రూ.10 లక్షలు ఇవ్వాలి. ప్రభుత్వ హత్యల కిందే కేసు నమోదు చేయాలి. ఈ హత్యలకు సీఎస్ జవహర్‌రెడ్డి, సీఎం జగన్మోహన్‌రెడ్డి బాధ్యత వహించాలి. డబ్బులు విడుదల చేయకుండా పెన్షన్ కోసం సచివాలయాల చుట్టూ తిప్పించడం వల్లే చనిపోయారు. చంపడానికి సచివాలయాల వద్దకు వాళ్లు తీసుకొస్తే, కాపాడటానికి మేము నీళ్లు, భోజనం, మజ్జిగ అందించాం. వికలాంగులకు రూ.6 వేల పెన్షన్ అందిస్తాం. కానీ జగన్ మాత్రం పెంచిన రూ.500 కూడా 2028కి రూ.250, 2029కి రూ.250 పెంచుతానని చెప్పాడు. 2029 ఏప్రిల్‌లో పెంచితే కేవలం 3 నెలలు మాత్రమే పెంచిన పెన్షన్ అమలు చేస్తామని జగన్ చెప్పాడు. పెన్షన్ డబ్బును బ్యాంక్ అకౌంట్లో వేస్తే, బకాయివుంటే అవి కోత పడే అవకాశం ఉంది' అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

---

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుని సోమవారం మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు నందికొట్కూరులో కలిశారు. నూజివీడు నుండి టీడీపీ రెబల్ అభ్యర్థిగా పోటీకి దిగిన వెంకటేశ్వరరావు తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. అనంతరం చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు.





---

#### ఉపాధ్యాయ నేత మూకల అప్పారావు

## మరణం బాధాకరం

**- టీడీపీ అధినేత చంద్రబాబు సంతాపం**

అమరావతి(చైతన్యరథం): నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ఉపాధ్యాయవాణి ఎడిటర్ మూకల అప్పారావు మరణం బాధాకరమని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. మూడు దశాబ్దాలకుపైగా ఉపాధ్యాయునిగా కొనసాగి... ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేశారన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న అప్పారావు మరణించారన్న వార్తతో షాక్ తిన్నానన్నారు. ఉపాధ్యాయుల కోసం ఆయన చేసిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయమే అన్నారు. అప్పారావు మృతిపట్ల సంతాపాన్ని తెలుపుతున్నానంటూ, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

---

## మూకల అప్పారావు మృతి కలచివేసింది

**- సంతాపం వ్యక్తం చేసిన అచ్చెన్నాయుడు**

అమరావతి(చైతన్యరథం): ఉపాధ్యాయ సంఘం నేత మూకల అప్పారావు మృతి పట్ల టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సంతాపం ప్రకటించారు. అప్పారావు హఠాన్మరణం తనను ఎంతగానో కలచివేసిందని ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. విజయవాడ కార్పొరేషన్ స్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా అప్పారావు మూడు దశాబ్దాల పాటు పని చేశారు. రాష్ట్ర నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఆయన సేవలందించారు. ఉపాధ్యాయ ఉద్యమంలో కాకలు తీరిన యోధుడిగా పనిచేసి అనేక ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తోడ్పడ్డారు. ఉపాధ్యాయ లోకం మంచి నాయకుడిని కోల్పోయింది. ఆయన మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులందరికీ అచ్చెన్నాయుడు సానుభూతి తెలియజేశారు.



# నందికొట్కూరు దెబ్బకు
# వైసీపీ గుండె పగలాలి!

(3వ పేజీ తరువాయి)

రాష్ట్రాన్ని ఏస్థితికి తీసుకెళ్లారో. ఐదేళ్ల ముందు మేనిఫెస్టోలో ఏంపెట్టారో ఇప్పుడూ అదే ఉంది. సంపద సృష్టించి.. ఆదాయాన్ని పెంచి టీడీపీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి చూపిస్తామని మాటిస్తున్నా. రైతును రాజు చేసేందుకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేలు ఆర్థిక సాయం చేయడమే కాకుండా రైతు సబ్సిడీ ఇచ్చి రైతులను ఆదుకుంటాం.

ఇసుకను దోచుకున్నారు. భవన నిర్మాణ కార్మికుల బతుకుమీద కొట్టారు. 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచాడు. నిత్యావసరా ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పాలన చేతకాని దద్దమ్మవల్ల అన్ని వ్యవస్థలూ కునారిల్లిపోయాయి. ఈ పరిస్థితి మార్చి చూసిస్తానని హామీ ఇస్తున్నా అని చంద్రబాబు ప్రకటించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యుత్ ఛార్జీలు అందుబాటులో ఉంటాయని, భవిష్యత్‌లో పెంచబోమన్నారు. ప్రజలే విద్యుత్ తయారు చేసుకునే సౌలభ్యం కల్పించి, మిగులు విద్యుత్ ప్రభుత్వానికి అమ్మేలా చూస్తామన్నారు. సుపరిపాలన ద్వారా మెరుగైన జీవనప్రమాణాలు అందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## నిరుద్యోగ ద్రోహి జగన్

జాబ్ క్యాలెండర్, డీఎస్సీ అంటూ యువతను జగన్ మోసం చేశాడని చంద్రబాబు అన్నారు. ఓర్వకల్లులో ఒక్క పరిశ్రమ ఏర్పాటుకూ చొరవ తీసుకోలేదని, పరిశ్రమలు వచ్చి.. మీ పిల్లలకు ఉద్యోగాలు రావాలంటే బాబు రావాలన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం మెగా డీఎస్సీపైనే పెడతామని, ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామని, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించారు. నందికొట్కూరు నుంచే ప్రైవేట్ కంపెనీలకు పనిచేసేలా వర్క్ ఫ్రంహోం విధానం తెస్తామన్నారు. నందికొట్కూలో యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ అవకాశం కల్పించి, వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామన్నారు. నిరుద్యోగులకు రూ.3 వేలు భృతి ఇస్తామని, ఆరు లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులందరికీ మెరుగైన పీఆర్సీ ఇస్తామని హామీ ఇచ్చారు. డీఏలు, టీఏలు, పీఎఫ్ ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులను గౌరవిస్తామన్నారు.

## గులక రాయి డ్రామాను ప్రజలు నమ్మలేదు

గులకరాయితో జగన్ సానుభూతి పొందాలని చూసి విఫలమయ్యాడన్నారు. బాబాయ్‌ని గొడ్డలితో హత్య చేసిందెవరో అందరికీ తెలుసు. న్యాయం అడిగిన వివేకా కూతురు సునీతనే నిందితురాలిగా చేసి కేసులు పెట్టి వేధించే సైకోని చూశారు. గత ఎన్నికల్లో కోడికత్తి డ్రామా. ఈ ఎన్నికల్లో గులకరాయి డ్రామా. నేను జగన్‌రెడ్డిని హత్య చేయడానికి ప్రయత్నించానని ఆయన సతీమణి భారతి ఇంగితం లేకుండా మాట్లాడుతున్నారు. హత్యా రాజకీయాలు జగన్‌రెడ్డి వృత్తి, ప్రవృత్తి. హత్యలు చేసే వాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తా అని చంద్రబాబు హెచ్చరించారు.

## రాజకీయ లబ్ధి కోసమే కులాల చిచ్చు

అభివృద్ధి చేయకుండా కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి జగన్ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమవాసిగా సామాజిక న్యాయానికి కట్టుబడి పనిచేస్తున్నానని, జిల్లాలో బోయ, కురబ, వైశ్య, ముస్లిం, ఈడిగ, మాల, మాదిగలకు సమతుల్యతతో టికెట్లు కేటాయించామన్నారు. బలిజకు తిరుపతిలో జనసేన టికెట్ ఇస్తే.. రాయచోటిలో టీడీపీ టికెట్ ఇచ్చాం. రాయలసీమలో బలిజలకు ఒక్క సీటైనా ఇచ్చారా అని జగన్‌రెడ్డిని ప్రశ్నిస్తున్నా? రెడ్లకు కూడా రాయలసీమలో టీడీపీ అన్యాయం చేయలేదు. నంద్యాల ఎంపీ టికెట్ శబరికి, డోన్‌లో కోట్ల సూర్యప్రకాష్ రెడ్డికి, బీసీ జనార్థన్ రెడ్డి, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గౌరు చరితారెడ్డిలకు టికెట్లు ఇచ్చామన్నారు. సామాజిక న్యాయం, సమీకరణలతో టీడీపీ ముందుకెళ్తుంటే జగన్ సామాజిక ద్రోహం చేస్తూ పిల్ల సైకోలను పెంచుతున్నాడు. వైసీపీ పాలనలో ఒక్క రెడ్డికైనా ఉద్యోగం వచ్చిందా? మతాన్ని సైతం సీఎం రెచ్చగొడుతున్నాడని చంద్రబాబు దుయ్యబట్టారు.

## ముస్లింల సంక్షేమం టీడీపీతోనే సాధ్యం

న్యాయవాదులను నియమించి సుప్రీంకోర్టులో ముస్లింల నాలుగు శాతం రిజర్వేషన్లు కాపాడిన పార్టీ తెలుగుదేశం. భవిష్యత్తులో కూడా రిజర్వేషన్లు కాపాడతామని బాబు అన్నారు. మసీదుల నిర్మాణానికి టీడీపీ ఆర్థిక సాయం చేస్తే మసీదులు కూలగొడతామని వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మైనార్టీలకు న్యాయం చేసిన పార్టీ తెలుగుదేశం. 1995, 2004, 2014లో ఎన్డీతో పొత్తులో ఉన్నప్పటికీ ఏ ఒక్క ముస్లింకి అన్యాయం జరగలేదు. టీడీపీ ప్రభుత్వ హయాంలో రంజాన్ తోఫా, దుల్హాన్ పథకం, విదేశీ విద్యను అమలు చేశాం. మసీదులకు మరమ్మతులు, ఇమామ్‌లు, మౌజన్లకు జీతాలు ఇచ్చాం. ఉర్దూను రెండో భాషగా చేర్చాం. హౌజ్ హౌస్‌లు కట్టాం. ఉర్దూ యూనివర్సిటీలు పెట్టాం. షాదీఖానాను కట్టాం. మసీదుల మరమ్మతులకు నిధులు విడుదల చేశాం. 36,000 వేల మంది ముస్లిం ఆడబిడ్డలకు రూ.140 కోట్లు ఖర్చు చేసి పెళ్లిళ్లు చేశాం. ముస్లింలు మక్కాకు వెళ్లేందుకు రూ.లక్ష ఆర్థికసాయం చేస్తాం. టీడీపీ ఎల్లప్పుడూ మైనార్టీల కోసం అనేక విధాలుగా కృషి చేసింది. భవిష్యత్తులో మరింత కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. నంద్యాలలో అబ్దుల్ సలాంను దొంగగా చిత్రీకరించి వేధించి ఆయన కుటుంబం ఆత్మహత్య చేసుకునేలా చేసింది వైసీపీ కాదా? అని ప్రశ్నించారు. నందికొట్కూరులో ముస్లిం ఆడబిడ్డను దొంగగా చిత్రీకరించి అవమానించారు. నందికొట్కూరులో ముస్లిం ఆడబిడ్డను బురగా తొలగించి చూసి అవమనించడమే కాక.. ప్రశ్నించినందుకు దాడి చేసి దౌర్జన్యం చేశాడొక వైసీపీ నాయకుడు. చట్టాన్ని అతిక్రమిస్తున్న ఇలాంటి వ్యక్తులను కూటమి ప్రభుత్వంలో వదిలిపెట్టే ప్రసక్తే లేదు. మేం బానిసలం కాదు గౌరవంగా బతికే ముస్లింలమని వైసీపీ ప్రభుత్వానికి చాటిచెప్పాల్సిన అవసరం ఉందని చంద్రబాబు పిలుపునిచ్చారు.



## రాష్ట్ర పునర్నిర్మాణ బాధ్యత నాదీ

వాస్తవాలు చెప్పేందికే ఇక్కడికి వచ్చా. మీ పిల్లలు, మీకోసం, మన రాష్ట్ర అభివృద్ధి కోసం మరిసారి పొరపాటు జరగకుండా చూసుకోవాలి. వైసీపీ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు, ఆర్థికంగా సంక్షోభంలో ఉన్నారని ఈ రాష్ట్రాన్ని కాపాడే బాధ్యత తీసుకున్నా. ప్రతి ఇంటికి కుటుంబ సభ్యుడిగా, మీ పెద్దకొడుకుగా బాధ్యత తీసుకొని మీ అందర్నీ న్యాయం చేయాలనే ఏకైక కోరికతో 40 ఏళ్ల అనుభవంతో 14ఏళ్ల టీడీపీ పాలనలో ఎంత అభివృద్ధి చేశామో.. వచ్చే ఐదేళ్లలో అంత అభివృద్ధి చేసి మీ రుణం తీర్చుకుంటా. అందుకే నిర్దిష్టమైన ప్రణాళికతో సూపర్ సిక్స్ ప్రకటించాం. సూపర్ సిక్స్ బంపర్ సక్సెస్. జగన్‌రెడ్డి మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్ అన్నారు.


## సూపర్ సిక్స్‌తో ఫలితాల వెలుగులు

సూపర్ సిక్స్ ద్వారా మహాశక్తి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ.1500 అందజేస్తాం. ఐదేళ్లలో ప్రతి ఆడబిడ్డకు రూ.90 వేలు ఇవ్వబోతున్నాం. తల్లికి వందనం పథకం కింద స్కూల్‌కి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15000 ఇస్తాం. ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అందరికీ తల్లికి వందనం అమలు చేస్తాం. దీపం పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తాం. డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందజేస్తాం.

ప్రజాసపందను కాపాడి అప్పు చేయకుండా సంపద సృష్టించి మీ ఆదాయాన్ని పెంచి మీకు సంక్షేమం అమలు చేస్తాం. సంక్షేమ పథకాల ద్వారా డబ్బులు లక్షధికారులుగా తయారవ్వడానికి ప్రోత్సహిస్తాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి ఇంటికి తాగునీరు అందించే బాధ్యత నాది. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రూ.4 వేల పింఛను ఇంటిదగ్గరకే ఇస్తాం. ఐదేళ్లలో వృద్ధులకు రూ.2,40,000 అందజేస్తాం. వృద్ధులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేల పెన్షన్ ఇస్తాం. ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలకు రూ.వెయ్యి అదనంగా కలిపి జూలైలో రూ.7 వేలు పింఛన్ ఇంటివద్దకే అందజేస్తాం. అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తాం. పేదలందరికీ ఉచితంగా ఇళ్లు నిర్మించి ఇస్తాం. వాలంటీర్లకు రూ.10 వేలు గౌరవ వేతనమిస్తాం అని చంద్రబాబు ప్రామిస్ చేశారు.

## టీడీపీ అధికారంలోకి రాగానే

మిడుతూరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పూర్తిచేస్తాం. సిద్ధేశ్వరం హ్యాంగింగ్ బ్రిడ్జి కమ్ బ్యారేజీ నిర్మాణానికి శ్రీకారం చుడతాం. గుండ్రేవుల ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాం. బుడగజంగాల ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు ఇస్తామని చంద్రబాబు వరాలు కురిపించారు.





# జగన్‌రెడ్డి ఇచ్చిన హామీల అమల్లో 85 శాతం ఫెయిల్

- ఇవ్వని హామీలనూ అమలు చేసిన చంద్రబాబు
- చంద్రబాబు పాలనలో రెట్టింపైన రాష్ట్ర సంపద
- గడ్డు ఆర్థిక పరిస్థితుల్లోనూ సంక్షేమానికి పెద్ద పీట

అమరావతి, చైతన్యరథం: తాను ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశానంటూ ప్రతి రోజూ ఎన్నికల ప్రచార సభల్లో వైఎస్ జగన్మోసపురెడ్డి ఊదర గొడుతున్నాడు. అంతటితో ఆగక చంద్రబాబు ఒక్క హామీని కూడా అమలు చేయలేదని పచ్చి అబద్ధాలు చెప్తున్నాడు. సోమవారం నాడు మూడు ప్రాంతాల్లో నిర్వహించిన సిద్ధం సభల్లో సీఎం జగన్ మాట్లాడుతూ తాను ఇచ్చిన హామీల్లో 100 శాతం అమలు చేశానని, తనకెందుకు ఓటు వేయకూడదని అడుగుతున్నాడు. కానీ వాస్తవానికి జగన్మోహన్‌రెడ్డి మేనిఫెస్టోలో గానీ, పాదయాత్ర సందర్భంగా గానీ 730 హామీలు ఇస్తే అందులో అమలు చేసింది కేవలం 109 మాత్రమే. అంటే 15శాతం మాత్రమే అమలు చేశాడు. 85శాతం హామీల అమల్లో ఫెయిల్ అయ్యాడు. నవరత్నాలు, మేనిఫెస్టో పేరుతో 199 హామీలు ఇచ్చాడు. అందులో 17 హమీలు మాత్రమే పూర్తిగా అమలు చేశాడు. 73 హామీలను పాక్షికంగా అమలుచేయగా 109 హామీలను అసలు అమలే చేయలేదు. అమరావతి రాజధాని నిర్మాణాన్ని కొనసాగిస్తానని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక విధ్వంసం చేశాడు. పోలవరం ప్రాజెక్టును రివర్స్ చేయడం ద్వారా నదుల అనుసంధానానికి గండికొట్టి రాష్ట్రాన్ని కరువురక్కసికి బలిపెట్టాడు. అందరికీ ఉపాధి అవకాశలు కల్పిస్తానని చెప్పి కొత్తగా ఒక్క పరిశ్రమను తీసుకురాక పోగా... ఉన్న పరిశ్రమలను కూడా తరిమికొట్టి ఉన్న ఉపాధిని కూడా పోగొట్టాడు. ఖాళీగా ఉన్న 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తానని చెప్పి ఆ హామీని నిలబెట్టుకోలేదు. నా ఎస్సీ, నా బీసీ అంటూనే ఆ వర్గాలకు చెందిన 1.14లక్షల కోట్ల సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించి సామాజిక న్యాయం గొంతు కోశాడు. మద్య నిషేధం చేసి ఓట్లగుడతానన్న హామీకి విరుద్ధంగా మద్యం ఆదాయం 15 ఏళ్లు బ్యాంకులకు తాకట్టు పెట్టాడు. విద్యుత్ ఛార్జీలు పెంచనన్న హామీకి విరుద్ధంగా 70 వేల కోట్ల రూపాయల విద్యుత్ భారాలు మోపాడు. అధికారంలోకి వచ్చిన వెంటనే సీపీఎస్‌ను రద్దు చేస్తానని హామీనిచ్చి ఐదేళ్లయినా ఆ హామీని నెరవేర్చకుండా మడమ తిప్పాడు. ఇలా దాదాపు 85 శాతం హామీల అమల్లో ఫెయిల్ అయ్యాడు.

## చంద్రబాబు హాయాంలో సంక్షేమానికి పెద్ద పీట

చంద్రబాబు తన హయాంలో ఇచ్చిన హామీలనే కాక ఇవ్వని హామీలను కూడా అమలు చేశాడు. రైతు రుణ మాఫీకి సంబంధించి 24 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీని లక్ష్యంగా పెట్టుకోగా 15,200 కోట్ల రూపాయలను విడుదల చేశారు. మిగిలిన మొత్తాన్ని కూడా విడుదల చేయబోతే ప్రతిపక్షంలో ఉన్న జగన్ రెడ్డి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి ఆపివేయించాడు. ఇక డ్వాక్రా మహిళలకు సంబంధించి నేరుగా ఎనిమిది వేల కోట్ల రూపాయల రుణాలను రద్దు చేయగా...మరో పదివేల కోట్ల రూపాయాలను పసుపు కుంకుమ కింద చంద్రబాబు అందించాడు. పసుపు-కుంకుమ నిధులు ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పక పోయినప్పటికీ చంద్రబాబు అమలుచేశారు. అంతేకాక డ్వాక్రా మహిళలలకు స్త్రీ నిధి కింద నాలున్నర వేల కోట్లు, ఉన్నతి పథకం కింద 800 కోట్ల రూపాయల సహాయాన్ని అందించారు. మొత్తం డ్వాక్రా మహిళలకు దాదాపు 21 వేల కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించగా ఒక్క రూపాయి కూడా డ్వాక్రా రుణాలను మాఫీ చేయలేదంటూ జగన్‌రెడ్డి అబద్దాలు చెబుతున్నారు. చంద్రబాబు హాయంలో అభివృద్ధి కూడా పరుగులు పెట్టింది. నాలుగు లక్షల కోట్ల రూపాయలుగా ఉన్న జీఎస్‌డీపీ 8లక్షల కోట్ల రూపాయలకు అంటే రెండింతలు పెరిగింది. రాష్ట్ర విభజన గాయాలతో నిధులు అందుబాటులో లేక లోటు బడ్జెట్‌తో ప్రారంభమైన నవ్యాంధ్ర భవిష్యత్తును ఐదేళ్లలో చంద్రబాబు సమూలంగా మార్చేశారు. లోటు బడ్జెట్ ఉన్నా సంక్షేమంలో ఎక్కడా తేడా రానివ్వలేదు. వ్యవసాయరంగాన్ని ఇతోధికంగా ప్రోత్సహించారు.ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి మార్కెట్‌లో జోక్యం చేసుకొని రైతుల నుండి నేరుగా పంటలను కొని వారికి మద్దతు ధరలను ఇప్పించారు. అంతేకాక మేనిఫెస్టోలో చెప్పనప్పటికీ రైతు రథం పేరుతో రెండున్నర లక్షల రూపాయల సబ్సిడీతో 18 వేల మంది రైతులకు ట్రాక్టర్లను అందించారు. సాగునీటి రంగంలో 71వేల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టి 23 ప్రాజెక్టులను పూర్తి చేసి 32 లక్షల ఎకరాలకు సాగునీరు అందించారు. రెండు వందల రూపాయలుగా ఉన్న పెన్షన్‌ను మొదట వెయ్యి రూపాయలకు ఆ తర్వాత రెండు వేల రూపాయలకు పెంచి అవ్వా తాతల ముఖాల్లో సంతోషాన్ని నింపారు. ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని జగన్ పచ్చి అబద్దాలు చెబుతుండగా వాస్తవానికి ఒక్కో ఇల్లు ఏడున్నర లక్షల రూపాయల విలువలో పదకొండున్నర లక్షల ఇళ్ల నిర్మాణాలను చేపట్టాడు. రాష్ట్రంలో ఆరున్నర లక్షల మందికి ప్రత్యక్ష ఉపాధిని కల్పించారు. పరోక్షంగా మరో 15లక్షల మందికి ఉపాధి లభించింది. ఇంకా ఉపాధి లభించిన ఆరు లక్షల మందికి నెలకు రెండు వేల రూపాయల చొప్పున నిరుద్యోగ భృతి అందించారు. ఇలా చంద్రబాబు ఇచ్చిన హామీలనే కాక ఇవ్వని హామీలను కూడా అమలు చేశారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ జోడు గుర్రాలుగా నడిపించారు.

---

జగన్‌కు సంక్షేమం, అభివృద్ధి రెండూ తెలియవు

# అడ్డగోలుగా రాష్ట్రాన్ని దోచేశారు: కనకమేడల



న్యూఢిల్లీ: హామీల అమలుపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అసత్య ప్రచారం చేస్తున్నాడని టీడీపీ మాజీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ విమర్శిం చారు. జగన్ మోహన్‌రెడ్డి తాజాగా విడుదలచేసిన మేనిఫెస్టోపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్ గత మేనిఫెస్టోలో 99శాతం హామీలు పూర్తి చేశామంటున్నారని.. నిజంగా 99 హామీలు పూర్తి చేశారా అని సూటిగా ప్రశ్నించారు. ఇటు అభివృద్ధిని, అటు సంక్షేమాన్ని పక్కకు పెట్టి జగన్ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. 25మంది ఎంపీలను ఇస్తే ప్రత్యేక హెూదా సాధిస్తామన్నారని..ప్రత్యేకహెూదా కోసం కేంద్రం మెడలు వంచుతామన్నారని..గుర్తుచేస్తూ ఎవరు ఎవరి దగ్గర మెడలు వంచారని నిలదీశారు. గత ఎన్నికల ముందు జగన్‌మోసపూరిత హామీలు ఇచ్చారన్నారు. మద్యపాన నిషేధం చేస్తామన్నారు.. ఏమైందని మరో ప్రశ్న వేశారు. మద్య నిషేధం చేయలేదు సరికదా.. కల్తీ మద్యం సరఫరా చేస్తున్నారని.. అది తాగి అనేక మంది చనిపోయారన్నారు.మద్యం తయారీ మొత్తం సీఎం బంధువుల చేతుల్లోకి వెళ్లి పోయిందన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు అన్నారు ఏమైందని అడిగారు. జగన్ గతంలో ఇచ్చిన హామీలే విఫలం అయ్యాయని.. ప్రజలను జగన్ నయవంచనకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. కరెంట్ రేట్లు 9సార్లు పెంచారన్నారు. అన్న క్యాంటీన్లు ఎత్తేశారన్నారు.ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లించారన్నారు. సంపద సృష్టిని జగన్ గాలికొదిలేశారని విమర్శించారు. మద్యపానం నిషేధం చేయకపోతే ఓట్లు అడగను అని జగన్ అన్నారని గుర్తుచేశారు. జగన్ మరోసారి మోసపూరిత వాగ్దానాలతో మళ్ళీ వచ్చారన్నారు. జగన్‌కు సంక్షేమం తెలియదని.. రాష్ట్రాన్ని దోచేశారన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసమే ఎన్డీఏతో చంద్రబాబు పొత్తు పెట్టుకున్నారని వివరించారు. వాస్తవాలకు భిన్నంగా జగన్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని కనకమేడల విమర్శించారు.

---

# దోపిడీల్లోనే అభివృద్ధి.. రాష్ట్రం మాఫియాల మయం

*- పిఠాపురం రోడ్‌షోలో పవన్*



పిఠాపురం: రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందకపోయినా జూదం, మద్యం, ఇసుక దోపిడీల్లో మాత్రం బాగా అభివృద్ధి చెందిందని జనసేనాని పవన్‌కల్యాణ్ అన్నారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని అధోగతిపాలు చేశారన్నారు. అభివృద్ధి అనేది లేదు. రాష్ట్రం మాఫియాలమయంగా మారిందన్నారు. సోమవారం పిఠాపురం మండలంలో రోడ్ షో నిర్వహించారు. చెందుర్తి జంక్షన్ నుంచి ప్రారంభమైన ఈ రోడ్ షోకు విశేష స్పందన లభించింది. జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులు రోడ్ షోకు పోటెత్తారు. ఈ రోడ్ షోలో పవన్ తో పాటు పిఠాపురం టీడీపీ ఇన్చార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ కూడా పాల్గొన్నారు. రోడ్ షోలో పవన్ మాట్లాడుతూ, నాడు చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు టీడీపీ శ్రేణుల వేదన తనకు అర్థమైందని అన్నారు. టీడీపీ నేతలు, కార్యకర్తలు వారి బాధను నేరుగా తనతో పంచుకోకపోయినా... వారి మనసులో బాధను అర్థం చేసుకుని, నేరుగా రాజమండ్రి జైలు వద్దకు వెళ్లి చంద్రబాబుకు మద్దతు తెలిపానని వివరించారు. నాలుగు దశాబ్దాల పాటు పార్టీ నడిపిన వ్యక్తి, వర్మవంటి బలమైన నాయకులు ఉన్న పార్టీ, నాలుగు దశాబ్దాలుగా బలమైన కార్యకర్తలు, తెలుగు మహిళలు ఉన్న పార్టీ, రాష్ట్రానికి సేవలు చేసిన పార్టీ టీడీపీ. ప్రతి పార్టీ పాలనలో తప్పొప్పులు, విభేదాలు ఉంటాయి. అవన్నీ ప్రజాస్వామ్యబద్ధంగా పరిష్కరించుకోవాలి కానీ, చంద్రబాబు వంటి నాయకుడ్ని తీసుకెళ్లి 53 రోజులు జైల్లో కూర్చోబెట్టారు. పెట్టినోడు ఎవడు... పది సంవత్సరాలుగా బెయిల్ మీదున్న వ్యక్తి! ఈ రాష్ట్ర ముఖ్య మంత్రి పదేళ్లుగా బెయిల్ మీదున్నాడు. అతడిపై 30 కేసులు ఉన్నాయి. మద్యాన్ని నిషేధిస్తానని చెప్పి, మద్యం ఏరులై పారిస్తున్నాడు. రూ.60 ఉండే క్వార్టర్ ఇప్పుడు రూ.200పలుకుతోంది. రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తూ ఆరోగ్యాన్ని పాడు చేస్తున్నాడు.అధికారంలోకి రాగానే ఈ విధానం మార్చేస్తాం. వచ్చేది కూటమి ప్రభుత్వమే. అడగనిదే అమ్మయినా పెట్ట దంటారు... అందుకే టీడీపీ కార్యకర్తలను,జనసేన మద్దతుదారులను, బీజేపీ శ్రేణులను అడుగుతున్నా... నేను పిఠాపురం నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను... నాకు మీ విలువైన ఓటును గాజు గ్లాసు గుర్తుపై వేసి భారీ మెజారిటీతో గెలిపిం చండి. పిఠాపురంలో వర్మ సహకారం మరువలేనిది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియోజకవర్గంలో ఏసమస్య ఉన్నా ఇద్దరం కలిసి పరిష్కరిస్తాం. చంద్రబాబు చెప్పారు...క్షత్రియకోటాలో వర్మకి ఎమ్మెల్సీ ఇస్తామన్నారు... ఆ దిశగా నేను కూడా కృషి చేస్తానని పవన్ కల్యాణ్ వివరించారు.

---

# పొన్నూరులో రూ.2540 కోట్ల మేర సహజ వనరుల దోపిడీ

- అడ్డగోలుగా దోచుకుంటున్న ఎమ్మెల్యే కిలారు
- జగన్‌కి కప్పం కడితే దోపిడీ, హత్యలకు సైతం పర్మిషన్ ఇస్తారు
- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల ధ్వజం

గుంటూరు: పొన్నూరు నియోజకవర్గంలో రూ.2540 కోట్ల మేర సహజ వనరుల దోపిడీ జరిగిందని టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర విమర్శించారు. ఈ దోపిడీపై ముఖ్యమంత్రి జగన్ సమాధానం చెప్పాలని ధూళిపాళ్ల డిమాండ్ చేశారు. స్థానిక రేషన్ బియ్యం మాఫియా ఒక హత్య చేసిందని.. దీనిపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం ధూళిపాళ్ల విలేకరులతో మాట్లాడుతూ అవినీతి సొమ్ములో వాటా ఇస్తూ, జగన్‌కి కప్పం కడితే దోపిడీ, హత్యలకు సైతం అనుమతి ఇస్తారని ధూళిపాళ్ల విమర్శించారు. రేషన్ మాఫియా లారీకి అడ్డు వచ్చాడని మార్కెట్ యార్డు ఉద్యోగిని హత్య చేశారన్నారు. ఈ హత్యపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ధూళిపాళ్ల డిమాండ్‌చేశారు. పొన్నూరు వైసీపీ ఎమ్మెల్యే కిలారు రోశయ్య దళితులను బెదిరించి అనుమర్లపూడి గ్రామంలో రూ.50కోట్ల భూమిని ఆక్రమించుకున్నాడన్నారు. అయినప్పటికీ కిలారుపై ముఖ్యమంత్రి ఇంతవరకూ ఏ చర్యా తీసుకోలేదన్నారు. గంజాయి మాఫియాకు పొన్నూరు అడ్డాగా మారిందన్నారు.పొన్నూరు నియోజకవర్గంలో అభివృద్ధి స్థానంలో దోపిడీ పెరిగిందన్నారు. అభివృద్ధి పేరుతో ప్రభుత్వ సొమ్ము అడ్డగోలుగా దోచుకున్నారని ధూళిపాళ్ల నరేంద్ర అన్నారు.జొన్న, మొక్కజొన్న కొనుగోలులో విపరీతంగా దోచుకున్నారన్నారు. రైతుల నష్ట పరిహారంలో అధికార పార్టీ నాయకులు దోపిడీకి పాల్పడ్డారని ధూళిపాళ్ల అన్నారు. అధికార పార్టీ నాయకులు అధికారాన్ని అడ్డు పెట్టుకుని నయవంచనకు పాల్పడ్డారన్నారు. రోడ్డు విస్తరణలో నష్టపోయిన బాధితులకు ఇంతవరకూ నష్టపరిహారం ఇవ్వలేదన్నారు.

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 7000మంది లబ్ధిదారులకు పెన్షన్ తీసేశారన్నారు. ఒక్కసారి అని అధికారంలోకివచ్చి ప్రజలను మోసంచేశారని.. వీటన్నింటిపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ధూళిపాళ్ల డిమాండ్ చేశారు.

---

## అసెంబ్లీ స్థానాలకు 2,705 నామినేషన్లు

*ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ*

*నూజివీడు పోటీ నుండి తప్పుకున్న ముద్దరబోయిన*

అమరావతి, చైతన్యరథం: నామినేషన్ల ఉపసంహరణ గడువు సోమవారంతో ముగిసి పోయింది. దీంతో ఎవరెవరు పోటీలో ఉంటారో తేలిపోయింది. 25 పార్లమెంట్ స్థానాలకు 503నామినేషన్లు ఆమోదం పొందాయి. 175 అసెంబ్లీ స్థానాలకు 2,705 నామినేషన్ల మిగిలాయి. నంద్యాల పార్లమెంట్‌కు అత్యధికంగా 36 నామినేషన్లు పడ్డాయి. రాజమండ్రి ఎంపీ స్థానానికి అత్యల్పంగా 12 నామినేషన్లు మాత్రమేవచ్చాయి. తిరుపతి అసెంబ్లీ స్థానానికి అత్యధికంగా 48నామినేషన్లు పడగా చోడవరం అసెంబ్లీ స్థానానికి అత్యల్పంగా ఆరు నామినేషన్లు వచ్చాయి. కాగా చివరి వరకు బరిలో ఉన్న టీడీపీ నాయకులు నూజీవీడు నుండి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, మడకశిర నుండి సునీల్‌కుమార్,మాడుగల నుంచి పైలా ప్రసాద్ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు.

# వైసీపీకి మూడింది!



(6వ పేజీ తరువాయి)

జలగ వచ్చి రూ.5వేల వాలంటీర్ ఉద్యోగాలు అంటున్నాడన్నారు. జాబు కావాలంటే బాబు కావాలి. మన ప్రభుత్వం వస్తేనే యువతకు ఉద్యోగాలొస్తాయని చంద్రబాబు స్పష్టం చేశారు. ఉద్యోగులకు సంబంధించి సీపీఎస్ విషయంలో ప్రత్యేక విధానం రూపొందించి ఉద్యోగులకు న్యాయం చేస్తానని బాబు హామీ ఇచ్చారు. ఉద్యోగులంతా సమైక్యంగా ఉండాలని, పీఆర్సీ ఇచ్చి ఉద్యోగులకు న్యాయం చేసే బాధ్యత తీసుకుంటానని, ప్రతి ఒక్కరూ గౌరవ ప్రదంగా పని చేయడానికి అనువైన వాతావరణం కల్పిస్తానన్నారు.

ఉద్యోగులందరికీ న్యాయం చేసే బాధ్యత తనదంటూనే, పెన్షన్ సకాలంలో ఇచ్చి అండగా నిలుస్తానని ప్రామిస్ చేశారు. రాష్ట్రంలోని ఐదు కోట్లమందికి అండగా నిలిచి, న్యాయం చేసే బాధ్యత తీసుకుంటానని చంద్రబాబు హామీ ఇచ్చారు. బీసీలందరికీ న్యాయం చేసే బాధ్యత తనదని, బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ప్రకటించానన్నారు. ఐదేళ్లలో రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేసి బీసీలకు స్వయం ఉపాధి కల్పిస్తానని, స్వయం ఉపాధి రుణాలు, ఆదరణ పథకంతో ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తానన్నారు. చేతి వృత్తుల్లో ఆధునిక పద్ధతులు తీసుకొచ్చి ఆర్థికంగా సుస్థిరపడేలా ప్రోత్సహిస్తానన్నారు.



## నన్ను నమ్మినవాళ్లను వదులుకోను

మొన్నటి వరకు పని చేసిన ధర్మవరం సుబ్బారెడ్డికి అనివార్య కారణాలతో సీటు ఇవ్వలేకపోయాను. కానీ, సుబ్బారెడ్డికి అండగా నిలిచి న్యాయం చేసే బాధ్యత నాది. సూర్యప్రకాశ్ గెలుపు కోసం సుబ్బారెడ్డి వర్గం పని చేయాలి. నాతో కలిసి పని చేసిన వ్యక్తిని ఎప్పుడూ వదులుకోను. ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరినీ కలవండి. దళితులకు జగన్‌రెడ్డి చేసిన అన్యాయాన్ని వివరించండి. ఏ, బీ, సీ, డీ వర్గీకరణతో మాదిగలకు న్యాయం చేసే బాధ్యత నేను తీసుకుంటాను అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## సూపర్-6 పథకాలతో మారనున్న జీవితాలు

ఆస్తిలో సమాన హక్కు కల్పించిన పార్టీ తెలుగుదేశం. చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వకుండా మెడపట్టి గెంటేసిన నాయకుడు జగన్ రెడ్డి. తల్లికి అన్నం పెట్టకుండా తరిమేసినోడు మహిళలకు ఏమిస్తాడని నిలదీశారు. మహాశక్తి పథకంలో భాగంగా మహిళలకు 4 కార్యక్రమాలు రూపొందించాను. ఆడబిడ్డ నిధితో ప్రతి ఆడబిడ్డకూ నెలకు రూ.1500 చొప్పున ఏటా రూ.18 వేలు ఎంత మంది ఉంటే అందరికీ ఆర్థిక సాయం అందిస్తాను. తల్లికి వందనం కింద ప్రతి బిడ్డకూ రూ.15 వేలు చొప్పున అందిస్తాను. ఎంతమంది పిల్లలున్నా అందరినీ చదివించే బాధ్యత తీసుకుంటాను. దీపంతో ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాను. అధికారంలోకి రాగానే ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తాను. ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తాను. మా ఆడబిడ్డల్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లే వాహనానికి నేడే డ్రైవర్. ప్రతి మహిళ తాను ఆర్థికంగా స్థిరపడేలా చేసే బాధ్యత నాది. డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తాను. ప్రతి ఆడబిడ్డ ఇంటికి ఆర్థిక మంత్రిగా ఉండాలని చంద్రబాబు కాంక్షించారు.

## ముస్లింలకు అండగా ఉంటా

డోన్‌లో ముస్లిం మైనార్టీ సోదరులు ఎక్కువగా ఉన్నారు. బీజేపీతో కలిసి మసీదులు కూల్చేస్తానని బుగ్గన కథలు చెబుతున్నాడు. మైనార్టీలకు న్యాయం చేసింది నేనే. ఉర్దూ యూనివర్శిటీ ఏర్పాటు చేసింది, ఉర్దూను రెండో భాషగా గుర్తించింది తెలుగుదేశం పార్టీ. దుకాన్ మకాన్, దుల్హన్ లాంటి పథకాలు తెచ్చింది తెలుగుదేశం పార్టీ. రంజాన్ తోఫా ఇచ్చి అండగా నిలిచాను. ఈ పథకాలన్నీ జగన్‌రెడ్డి రద్దు చేసి మైనార్టీలను ఉద్ధరించానంటున్నాడు. పార్లమెంటులో సీఏఏ, ఎన్ఆర్సీ బిల్లులకు మద్దతిచ్చి ఇక్కడ డ్రామాలాడుతున్నాడు.

## ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు

ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందిస్తాం. తాగు, సాగునీటి సమస్యల్ని పరిష్కరించి చూపిస్తాను. పెన్షన్ ప్రారంభించింది తెలుగు దేశమే. రూ.200 ఉన్న పెన్షన్ రూ.2000 చేసింది నేనే. కానీ, జగన్‌రెడ్డి ఐదేళ్ల పాటు ముక్కుతూ మూలుగుతూ రూ.1000 పెంచాడు. ఏప్రిల్ నుండే పెన్షన్ పెంచి రూ.4000 ఇస్తాను. మొత్తం కలిపి అందిస్తాను. కానీ, ఈ జగన్‌రెడ్డి ఏమన్నాడో తెలుసా.. ఎప్పుడో ఐదేళ్ల తర్వాత రూ.500 పెంచుతాడంట. ప్రతి అవ్వ తాతకు అండగా నిలుస్తాను. పెద్ద కొడుకుగా నేనుంటాను. ప్రతి పెన్షన్ దారుడికి ఏటా రూ.48వేలు పెన్షన్ రూపంలో అందిస్తాను. దివ్యాంగులకు నెలకు రూ.6000 చొప్పున సంవత్సరానికి రూ.72 వేలు అందిస్తాను. సంపద సృష్టించి ఆ సంపదను ప్రజలకు పంచుతా. అంతేగానీ, ఈ జగన్ రెడ్డిలా అప్పులు చేయబోను. ప్రతి ఒక్కరిలో మనో ధైర్యం ఉన్నపుడు ఎంతటి వైకల్యమైనా మన ముందు దిగదుడుపే. దివ్యాంగులకు అవసరం మేరకు ఎలక్ట్రికల్ మోటార్ వాహనాలు అందిస్తాను. ప్రతి ఒక్కరికీ రెండు సెంట్ల ఇళ్ల స్థలం ఇచ్చి ఇళ్లు కట్టిస్తాను. పిచ్చుక గూళ్లు కట్టించి ఊళ్లు కట్టానంటూ కథలు చెబుతున్నాడు. టిడ్కో ఇళ్లకు రంగులేసుకోవడం తప్ప పేదలకు పంచకుండా పాడుబెడుతున్నాడు. అధికారంలోకి రాగానే వాటిని పంచిపెడతాను. రోడ్లకు మహర్దశ కల్పిస్తాను. ఇసుక అందుబాటులో ఉంచి నిర్మాణ రంగాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తాను. బుగ్గన ఆర్థిక మంత్రో అప్పుల మంత్రో అర్థం కావడం లేదు. ఎప్పుడూ నియోజకవర్గంలో ఉండడూ.. సచివాలయంలోనూ ఉండడు. అప్పుల కోసం చిప్ప పట్టుకుని ఢిల్లీలో తిరుగుతుంటాడు. రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి.. తాను మాత్రం మైనింగ్‌లో వేల కోట్లు వెనకేసుకున్నాడు. గజేంద్రరెడ్డి అనే బంధువు ఏనుగులా కనిపించిన ప్రజల ఆస్తులన్నీ మింగేస్తున్నాడు. మైనింగ్, క్రషింగ్ యూనిట్లను కబ్జా చేశాడు. కర్ణాటక మద్యం తీసుకొచ్చి అమ్ముకుంటున్నాడు. డోన్‌లో దోచుకున్న డబ్బుతో దేశంలో ఎక్కడెక్కడో ఆస్తులు కూడబెట్టుకుంటున్నాడు. సూర్య ప్రకాశ్‌రెడ్డి కోసం ఒక బటన్, బైరెడ్డి శబరి కోసం మరో బటన్ నొక్కాలి. వీరి గెలుపు చూసి జగన్‌రెడ్డికి వెన్నులో వణుకు పుట్టాలి." అని చంద్రబాబు నాయుడు అన్నారు.









# వైసీపీ నాయకులకు తెలిసింది రౌడీయిజం, దుష్ప్రచారమే!



- అహర్నిశలు కష్టపడి మంగళగిరి రూపురేఖలు మారుస్తా
- ఆటోడ్రైవర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకుంటాం
- నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో నారా లోకేష్

మంగళగిరి(చైతన్యరథం): వైసీపీ నాయకులకు తెలిసింది రౌడీయిజం, దుష్ప్రచారం మాత్రమే, ప్రజలంతా అప్రమత్తంగా ఉండి రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని యువనేత నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం చుక్కపల్లివారిపాలెం, చినపాలెం, శృంగారపురం గ్రామాల్లో సోమవారం నిర్వహించిన రచ్చబండ సభల్లో యువనేత పాల్గొన్నారు. రచ్చబండ కార్యక్రమానికి ముందు తాడిబోయినవారి పాలెంలో శ్రీకృష్ణ మందిరం, గంగమ్మతల్లి ఆలయాలను సందర్శించారు. తర్వాత చుక్కపల్లివారిపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, చర్చిలో ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం రచ్చబండ సభలో లోకేష్ మాట్లాడుతూ... తాను శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాక అయిదేళ్లు అహర్నిశలు కష్టపడి మంగళగిరి రూపురేఖలు మారుస్తానన్నారు. ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటా, సమస్యల పరిష్కారం కోసం ప్రజలు నా వద్ద రావాల్సిన పనిలేదు, నేను ప్రజలచుట్టూ తిరిగి సేవలందిస్తా. చంద్రబాబు, పవనన్నతో పోరాడి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తా. గత ఎన్నికల్లో ఓటమిపాలయ్యాక నాలో కసి పెరిగింది. మంగళగిరి ప్రజల మనసులు గెలవాలని నిర్ణయించుకున్నా. సొంత డబ్బుతో 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేశా. పాతికేళ్లు ప్రాతినిధ్యం వహించిన వారు కనీసం సిమెంటు బల్ల అయినా ఏర్పాటుచేశారా? నేను చేసిన సంక్షేమంలో పదోవంతైనా చేయగలిగారా? మంగళగిరి నా సొంతమనుకొని సేవ చేస్తున్నా. ప్రజలు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే రెట్టింపు కష్టపడి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా. మంగళగిరిలో పేదరికం లేకుండా చూడాలన్నదే నా లక్ష్యం. అహర్నిశలు శ్రమించి దేశం మొత్తమ్మీద అభివృద్ధి, సంక్షేమాలకు చిరునామాగా మంగళగిరిని మారుస్తా. మీలో ఒకడిగా ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో నన్ను అసెంబ్లీకి పంపండి. అభివృద్ధిఅంటే ఎలాఉంటుందంటే మంగళగిరి మాదిరిగా అనేలాచేసి చూపిస్తానని లోకేష్ హామీ ఇచ్చారు.

**వాలంటీర్లతో ఇళ్లవద్దనే రూ.4వేల పెన్షన్ ఇస్తాం**

జగన్‌కు శవరాజకీయాలంటే ఇష్టం, 2014లో తండ్రి శవం, 2019తో బాబాయి శవంతో రాజకీయ లబ్ధిపొందారు. ఇప్పుడు పెన్షన్లు ఇవ్వకుండా 32మంది అమాయక వృద్ధులను చంపివారి శవాలతో రాజకీయం చేయాలని చూస్తున్నారు.ఒక్కనెల ఓపిక పట్టండి. రూ.3 వేల పెన్షన్‌ను 4వేలకు పెంచి వాలంటీర్లతో ఇళ్లవద్దే అందజేస్తాం. జగన్ పాలనలో అడ్డగోలుగా పన్నుల భారం మోపడంతో ఆటోడ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారంలోకి వచ్చాక ఆటోడ్రైవర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసి సబ్సిడీ రుణాలను అందజేస్తాం. చీటికిమాటికీ ఫైన్లు, పోలీసుల వేధింపులకు స్వస్తి పలుకుతాం. వారి ఆదాయాన్ని పెంచేవిధంగా చర్యలు తీసుకుంటాం. ఆటోడ్రైవర్లకు అన్నివిధాలా అండగా నిలుస్తాం. ముఖ్యమంత్రి జగన్‌కు దళితులంటే చిన్నచూపు. దళితులకు గత ప్రభుత్వం అమలుచేసిన అంబేద్కర్ విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి 27సంక్షేమ పథకాలను జగన్ కట్ చేశారు. అధికారంలోకి వచ్చాక ఎస్సీలకు గత ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరిస్తాం. గత అయిదేళ్లుగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఒక్కలోన్ కూడా ఇవ్వలేదు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక దళితులపై దాడులు పెరిగాయి. దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు హత్యచేసి డోర్ డెలివరీచేస్తే, ఆయనను వెంటబెటుకుని జగన్ ప్రచారం చేస్తున్నారు. జగన్ అరాచకాలపై దళితులంతా ఆలోచించాలని లోకేష్ హితవు పలికారు.

**యువనేత దృష్టికి చుక్కపల్లివారిపాలెం సమస్యలు**

రచ్చబండ సందర్భంగా చుక్కపల్లివారిపాలెం గ్రామస్తులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు. జగన్ ప్రభుత్వం కొర్రీలు వేసి పేదబిడ్డలకు విదేశీవిద్య పథకాన్ని దూరం చేస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ సరిగా జమచేయకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు ఇబ్బంది పెడుతున్నాయి. కౌలురైతులకు సాయం, సబ్సిడీలు అందించాలి. చర్చి నిర్మాణానికి నిధులుకేటాయించాలి. గ్రామంలో ఆటస్థలం ఏర్పాటుచేయాలి. డ్రైన్లలో పూడిక తీయకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. యువనేత లోకేష్ స్పందిస్తూ...జగన్ ప్రభుత్వ నిర్వాకం కారణంగా 6లక్షల మంది విద్యార్థుల సర్టిఫికెట్లు కళాశాలల్లో ఉండిపోయాయన్నారు. వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిస్తాం. ఫీజులను నేరుగా కాలేజీలకే చెల్లించేలా పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్ని తెచ్చి విద్యార్థులు ఇబ్బందులను తొలగిస్తాం. కౌలురైతు చట్టాన్ని పకడ్బందీగా అమలుచేసి సాయం,సబ్సిడీలు అందజేస్తాం.వ్యవసాయ పెట్టుబడులను తగ్గించి రైతుల ఆదాయాన్ని పెంచుతాం. మంగళగిరిలో ఇథనాల్‌ప్లాంట్ ఏర్పాటుచేసి మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధరలు లభించేలా చర్యలు తీసుకుంటాం. భూగర్భ డ్రైనే జి, తాగునీటి సౌకర్యం కల్పిస్తాం. గ్రామంలో ఆటస్థలం, చర్చిలకు నిధులు అందించేలా చర్యలు తీసుకుంటా మని లోకేష్ హామీ ఇచ్చారు.

**లోకేష్ ఎదుట చినపాలెం వాసుల సమస్యలు**

చినపాలెంలో రచ్చబండ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తెచ్చారు. చినపాలెం నుంచి మహంకాళి అమ్మవారి ఆలయం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టాలి. గత ప్రభుత్వంలో ఆదరణ పథకం కోసం వాటాచెల్లించాం, వైసీపీ ప్రభుత్వం వచ్చాక పనిముట్లు అందించలేదు.బీసీ కాలనీ,ఎస్సీకాలనీల్లో రోడ్లు, కల్వర్టులు నిర్మించాలి. శ్మశానానికి స్థలం కేటాయించాలి. గ్రామానికి బస్ సౌకర్యంకల్పించాలి. గ్రామ పొలాలకు నీరందించే కాలవకు లాకులు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. నారా లోకేష్ స్పందిస్తూ... మహంకాళి అమ్మవారి గుడివరకు రోడ్డు నిర్మిస్తామన్నారు. ఆదరణ పథకాన్ని పునరుద్ధరించి పనిముట్లు అందజేస్తాం. బీసీ,ఎస్సీ కాలనీలకు రోడ్లు నిర్మిస్తాం. గ్రామానికి బస్ సౌకర్యం కల్పిస్తా, భూసేకరణ చేసి శ్మశానవాటికకు స్థలం కేటాయిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. 3132కి.మీ.ల పాదయాత్రలో ప్రజల సమస్యలు తెలుసుకున్నా. అధికారంలోకి వచ్చాక సూపర్-6 హామీలను అమలుచేసి పేదలకు అండగా నిలుస్తాం.ఎంపి అభ్యర్థి పెమ్మసాని,ఎమ్మెల్యేగా తనకు అవకాశమిస్తే డబుల్ ఇంజన్ మాదిరిగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని లోకేష్ పేర్కొన్నారు.















## టీడీపీ ఆవిర్భావంతోనే

# మహిళా సాధికారతకు బాటలు





- మహిళలకు ఆర్థిక చేయూత అందించేందుకే స్త్రీ శక్తి
- మంగళగిరిని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దడమే లోకేష్ లక్ష్యం
- స్త్రీ శక్తి, మహిళా మిత్ర, డ్వాక్రా మహిళలతో నారా బ్రాహ్మణి

మంగళగిరి(చైతన్యరథం): ఇంటికి దీపం ఇల్లాలే.. ఇంటిని చక్కదిద్దడం, సమర్థవంతంగా నడిపించడంతో పాటు ఏ రంగంలోనైనా రాణించగల సత్తా మహిళలకు ఉందని నారా బ్రాహ్మణి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాడేపల్లి రూరల్ నులకపేట చైతన్య తపోవన కల్యాణ మండపంలో స్త్రీ శక్తి లబ్ధిదారులు, మహిళా మిత్ర, డ్వాక్రా మహిళలతో సోమవారం బ్రాహ్మణి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బ్రాహ్మణి మాట్లాడుతూ.... తెలుగుదేశం ఆవిర్భావంతోనే అన్న ఎన్టీఆర్ మహిళా సాధికారతకు బాటలు వేశారన్నారు. ఎన్టీఆర్ అధికారంలోకి రాగానే స్థానిక రాజకీయాల్లో మహిళలకు 9 శాతం రిజర్వేషన్లు కల్పించారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా నారా చంద్రబాబు నాయుడు మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి వేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు, ఉద్యోగాలు, కళాశాలల్లో యువతులకు 33శాతం రిజర్వేషన్లు అమలు చేశారు. మహిళలపేరిట ఇళ్ల స్థలాలు, పట్టాలు, రుణాలిచ్చారు. మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం సాధించేలా డ్వాక్రా సంఘాలను నెలకొల్పివారి జీవితాల్లో వెలుగులు నింపారు. దీపం పథకంతో 65 లక్షల గ్యాస్ కలెక్షన్లు ఇచ్చారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ మంగళగిరి నియోజకవర్గానికి అనేక సంక్షేమ, సేవా కార్యక్రమాలు చేస్తున్న లోకేష్ ఎమ్మెల్యే అయితే ఇంకెన్ని చేస్తారో ప్రజలు ఆలోచించాలి. లోకేష్ మనసుకు దగ్గరైన పథకం స్త్రీ శక్తి. ఈ పథకాన్ని ఒక్క మంగళగిరిలోనే కాకుండా ఇతర నియోజకవర్గాల్లోనూ అమలు చేయా లని లోకేష్ భావిస్తున్నారు. మంగళగిరిలో స్త్రీ శక్తి, పెళ్లికానుకలు, ఎన్టీఆర్ సంజీవని వంటి 29 పథకా లను అమలు చేస్తున్నారు... మా పెళ్లయిన తర్వాత ఉన్నతవిద్య అభ్యసించేందుకు లోకేష్ అందించిన ప్రోత్సాహం మరువలేనిది. నేను చదువు నిమిత్తం రెండుసార్లు అమెరికా వెళ్లానంటే అందుకు లోకేష్ ప్రోత్సాహమే కారణం. నన్ను ప్రోత్సహించినట్టే మంగళగిరి నియోజకవర్గంలోని ప్రతి మహిళ వారి సొంత కాళ్లపై నిలబడాలని ఆయన కోరుకుంటున్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా 2600మంది టైలరింగ్ నేర్చుకుని ఉపాధి పొందినందుకు చాలా సంతోషంగా ఉంది. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అధికారంలోకి వచ్చాక మహిళల ఆర్థిక స్వావలంబనకు మరిన్ని పథకాలు రూపొందించి అమలు చేస్తామని బ్రాహ్మణి చెప్పారు.

### రాక్షసపాలనలో నరకం అనుభవించాం

ఈ సమావేశంలో పలువురు లబ్ధిదారులు నారా బ్రాహ్మణితో తమ జీవన స్థితిగతులను చెప్పుకున్నారు. జ్యోత్స్న అనే మహిళ మాట్లాడుతూ...గడిచిన ఐదేళ్లుగా రాక్షస పాలనలో నరకం అనుభవించాం. డ్వాక్రా రుణాలు సరిగా అందడం లేదు. నిత్యావసరాల ధరలు పెంచి మాలాంటి పేద కుటుంబాలను రోడ్డున పడేశారు. పిల్లలకు ఉద్యోగాల్లేవు. మా ఆయనకు ఉపాధి లేక ఇల్లు కడవడం కష్టంగా ఉండేది. ఆ సమయంలోస్త్రీ శక్తి ద్వారా కుట్టు శిక్షణ తీసుకుని నేను ఉపాధి పొందాను. ఎంతో కొంత సంపాదిస్తూ నా కుటుంబానికి అండగా నిలిచాను. మన ప్రభుత్వం వచ్చాక మంగళగిరికి చిన్నతరహా కుటీర పరిశ్రమలు తీసుకొచ్చి మరింత మందికి ఉపాధి కల్పించాలని కోరారు. రజనీ మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం కింద ఉపాధి దొరకిందని, వేడి నీళ్లకు చన్నీళ్లులా తన సంపాదన కుటుంబానికి ఉపయోగపడుతోందని సంతోషం వ్యక్తం చేసింది. నారా బ్రాహ్మణి స్పందిస్తూ అధికారంలోకి వచ్చాక మంగళగిరి నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా మార్చేందుకు లోకేష్ ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని చెప్పారు. మహిళలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చేందుకు అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.





**మంగళగిరి నియోజకవర్గంలో నారా బ్రాహ్మణి పర్యటన వివరాలు (30-4-2024)**

ఉదయం

**10.30 - 10.50 :** మంగళగిరి పట్టణంలోని లక్ష్మీనరసింహ చేనేత వస్త్రాలయం సందర్శన.

**11.00 - 11.30:** మంగళగిరి పెరుమాళ్ల జ్యుయలర్స్ ఆభరణాల తయారీ యూనిట్ సందర్శన.

సాయంత్రం

**4.00 - 4.45:** దుగ్గిరాలలో పసుపు తయారీ యూనిట్ వద్ద మహిళా కార్మికులతో మాటామంతీ.

**5.00 - 7.00:** దుగ్గిరాల జంపాల ఫంక్షన్ హాలులో స్త్రీశక్తి, మహిళామిత్ర, డ్వాక్రా మహిళలతో సమావేశం.





## నేటి అవసరాలు - రేపటి ఆకాంక్షలు నెరవేర్చటమే లక్ష్యం

# ఎన్డీఏ కూటమి మేనిఫెస్టో నేడే విడుదల

గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో పూర్తిగా విధ్వంసమైన నవ్యాంధ్ర పునర్నిర్మాణం కోసం కూటమిగా ఏర్పడిన తెలుగుదేశం-జనసేన-భారతీయ జనతా పార్టీల కూటమి త్వరలో జరగనున్న ఎన్నికల ప్రణాళికను నేడు విడుదల చేయనుంది. నేటి మధ్యాహ్నం 12 గంటలకు ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో మూడు పార్టీల ముఖ్యనేతల సమక్షంలో ఈ కార్యక్రమం జరగనుంది.

ఇప్పటికే 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ' పేరుతో చంద్రబాబు ప్రకటించిన సూపర్-6 మినీ మేనిఫెస్టో, వివిధ సందర్భాల్లో ఇచ్చిన ఇతర హామీలు, బీసీ డిక్లరేషన్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం కోసం అదనంగా చేపట్టనున్న చర్యలను మేనిఫెస్టోలో ప్రకటిస్తారు.

కూటమి భాగస్వాములైన మూడు పార్టీలకు, నాయకులకు ప్రజలు, వివిధ వర్గాల నుంచి వచ్చిన డిమాండ్లు, సూచనలు, మూడు పార్టీల ఆలోచనలు, పేద, బడుగు, బలహీనవర్గాల ప్రస్తుత సామాజిక, ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో వారి నేటి అవసరాలు తీర్చటానికి కూటమి చేపట్టే చర్యలను ప్రకటిస్తూ, వారి రేపటి ఆశలు నెరవేర్చటానికి అవసరమైన రాష్ట్రాభివృద్ధి కోసం చేపట్టే చర్యలను కూడా మేనిఫెస్టోలో పొందుపరచే అవకాశం ఉంది.

కూటమి ప్రకటించే వివిధ సంక్షేమ పథకాల అమలుకు అవసరమయ్యే ఆర్థిక వనరుల గురించి కూటమి నేతలు లోతైన పరిశీలన చేసినట్లు సమాచారం. ఆయా పథకాల కింద సాయం పొందే లబ్ధిదారుల సంఖ్య, కూటమి ప్రభుత్వం అందించనున్న సహాయం వివరాలను పరిగణనలోకి తీసుకొని మొత్తం ఖర్చును మదించినట్లు కూటమి నేతలు తెలిపారు.

రాష్ట్రంలోని వివిధ భౌగోళిక ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ఆయా ప్రాంతాల ప్రత్యేకతల ఆధారంగా అభివృద్ధి విధానాలు రూపొందించి కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని.. ఆ మేరకు మేనిఫెస్టోలో వివరాలు ఉంటాయని సమాచారం. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి 'బాదుడే బాదుడు' కార్యక్రమంతో విలవిలలాడిన నవ్యాంధ్ర ప్రజలకు ఊరట కల్పించేలా కూటమి మేనిఫెస్టో ఉండవచ్చని అభిజ్ఞవర్గాల సమాచారం.

## పలు నియోజకవర్గాలకు టీడీపీ ఎన్నికల సమన్వయకర్తల నియామకం

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాలకు టీడీపీ ఎన్నికల సమన్వకర్తలకు నియమించారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆదేశాల మేరకు పార్టీ నేతలను నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్తలుగా నియమించినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. సమన్వయకర్తల వివరాలు ఇలా ఉన్నాయి. మంత్రాలయం: పాలకుర్తి తిక్కారెడ్డి, వెంకటగిరి: వూకా విజయ్ కుమార్, మదనపల్లి: చమర్తి సురేష్ రాజు, చీపురుపల్లి: గద్దె బాబురావు, కుచ్చర్లపాటి త్రిమూర్తులు రాజు, మడకశిర: గుండుమల తిప్పేస్వామి, రాజంపేట: జి.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి, చమర్తి జగన్మోహన్ రాజు, పోలి సుబ్బారెడ్డి, రంపచోడవరం: వంతల రాజేశ్వరి, ప్రొద్దుటూరు: చదిపిరాళ్ల శివనాథ రెడ్డి, పుంగనూరు: మన్ని సుబ్బారెడ్డి, నంద్యాల: ఏరాసు ప్రతాపరెడ్డి, శ్రీశైలం: బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మార్కాపురం: మాగుంట రాఘవ రెడ్డి, పాడేరు: బుద్దా నాగ జగదీష్, పాణ్యం: మల్లెల రాజశేఖర్, రాప్తాడు: గోనుగుంట్ల విజయ్‌కుమార్

# సుప్రీంకోర్టులో జగన్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ

- ఇసుక అక్రమ తవ్వకాలు తక్షణం నిలిపివేయాలని ఆదేశం
- బాధ్యులపై క్రిమినల్ చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలి స్పష్టీకరణ
- విచారణ మే 10కి వాయిదా



న్యూఢిల్లీ: ఇసుక తవ్వకాల అంశంపై సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. ఇసుక తవ్వకాలు జరుపుతున్న తీరుపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇసుక అక్రమ తవ్వకాలు వెంటనే నిలిపివేయాలని కీలక ఆదేశాలు జారీ చేసింది. నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ (ఎన్జీటీ) తీర్పును యథాతథంగా అమలు చేయాలని ఏపీ ప్రభుత్వానికి స్పష్టం చేసింది. పర్యావరణ అనుమతులు లేని ఇసుక తవ్వకాలు నిలిపివేయాలని, అక్రమ తవ్వకాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని నిర్దేశించింది. అనుమతులు ఉన్నచోట మాన్యువల్ గా ఇసుక తవ్వకాలు జరుపుకోవచ్చని సూచించింది. అక్రమాలకు పాల్పడిన వారిపై నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఏపీ ప్రభుత్వంతోపాటు, ఎన్జీటీని కూడా ఆదేశించింది. ఈ వ్యవహారంలో మే 9 లోపు అఫిడవిట్ దాఖలు చేయాలంటూ కేంద్ర పర్యావరణ, అటవీశాఖలను సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ఏపీ ప్రభుత్వం కూడా మే 9వ తేదీ లోపు అఫిడవిట్ దాఖలు చేయాలని తన ఆదేశాల్లో పేర్కొంది. తవ్వకాలు జరపడం లేదన్న విషయాన్ని అఫిడవిట్ రూపంలో తెలియజేయాలని జేపీ వెంచర్స్ ను ఆదేశించింది. ఎన్జీటీ తీర్పుపై ఎలాంటి స్టే విధించలేదని సుప్రీంకోర్టు వెల్లడించింది. పిటిషనర్ ఫిర్యాదుల మేరకు వెంటనే చర్యలు చేపట్టాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. క్రిమినల్ చట్టాల మేరకు ఎఫ్ఐఆర్ దాఖలుకు చర్యలు తీసుకోవాలని నిర్దేశించింది. తదుపరి విచారణను మే 10కి వాయిదా వేసింది.

# పెద్దిరెడ్డి అనుచరుల ఘాతకం

### బీసీవైపీ అధ్యక్షుడిపై దాడి, వాహనాలు ధ్వంసం

పుంగనూరు: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు ఘాతుకానికి పాల్పడ్డారు. భారత చైతన్య యువజన పార్టీ (బీసీవైపీ) అధ్యక్షుడు రామచంద్ర యాదవ్‌పై దాడికి యత్నించారు. దీంతో సదుం పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. సోమవారం సదుం మండలం ఎర్రాతివారిపల్లెలో ప్రచారం నిర్వహించేందుకు రామచంద్రయాదవ్ వెళ్లారు. మంత్రి పెద్దిరెడ్డి స్వగ్రామంలో బీసీవైపీ ప్రచారం నిర్వహించడంపై పెద్దిరెడ్డి బంధువు వేణుగోపాల్ రెడ్డి అభ్యంతరం తెలిపారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఏదో రకంగా ప్రచారం ముగించుకొని రామచంద్రయాదవ్ వెనక్కి వచ్చేశారు. మరో గ్రామంలో ప్రచారం చేస్తుండగా పెద్దిరెడ్డి వర్గీయులు రామచంద్రయాదవ్‌పై దాడికి యత్నించారు. పోలీసులు జోక్యం చేసుకొని ఆయన్ను సదుం పోలీస్ స్టేషనుకు తరలించారు. అక్కడికి చేరుకున్న వైసీపీ నాయకులు వీరంగం సృష్టించారు. బీసీవైపీవారి వాహనాలను ధ్వంసం చేశారు. కాన్వాయిలోని వాహనాలకు నిప్పు పెట్టారు. పోలీస్ స్టేషన్‌పైనా దాడికి యత్నించారు. ఈ క్రమంలో పోలీస్ స్టేషన్ వద్దకు వైకాపా కార్యకర్తలు భారీగా చేరుకోవడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి.

కాగా రెండు రోజుల క్రితం పుంగనూరు మండలంలోని మాగాండ్లపల్లెలోనూ బీసీవైపీకి ఇదే తరహా అనుభవం ఎదురైంది. రామచంద్రయాదవ్ ప్రచారం నిర్వహిస్తుండగా.. గ్రామంలోని వైకాపా కార్యకర్త శశిభూషణ్‌రెడ్డికి కరపత్రం అందజేసే సమయంలో వాగ్వాదం చోటుచేసుకుంది. మాటమాటా పెరిగి ఘర్షణకు దారి తీసింది. ఇరువర్గాలు కర్రలు, రాళ్లతో దాడులకు పాల్పడ్డాయి. దాడిలో బీసీవైపీకి చెందిన ఓ వాహనం అద్దాలు పగిలిపోయాయి. ఆ పార్టీ కార్యకర్త నారాయణ గాయపడ్డారు. పోలీసులు అక్కడికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. గాయపడ్డ నారాయణను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# గాజుగ్లాసు గుర్తుపై గందరగోళం

## పలువురు స్వతంత్రులకు కేటాయింపు

అమరావతి: రాష్ట్రంలో ఎన్నికల సంఘం ఆదేశాలపై రిటర్నింగ్ అధికారులకే స్పష్టత లేక పోవడంతో ఎక్కడికక్కడ గందరగోళం ఏర్పడుతోంది. సోమవారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో స్వతంత్రులకు రిటర్నింగ్ అధికారులు గుర్తులు కేటాయింటారు. ఈ క్రమంలో పలువురు స్వతంత్ర అభ్యర్థులకు గాజుగ్లాసు గుర్తు కేటాయించటం గందరగోళానికి దారితీసింది. విజయనగరంలో టీడీపీ రెబల్ అభ్యర్థిగా బరిలోకి దిగిన మాజీ ఎమ్మెల్యే మీసాల గీతకు గాజు గాసు గుర్తు కేటాయించారు.ఎన్నికలసంఘం ఆ గుర్తును జనసేన పార్టీకి రిజర్వ్ చేసిందని ఇండిపెండెంట్లకు ఇవ్వ కూడదని టీడీపీ నేతలు అభ్యంతరం చెప్పారు. అయితే అలాంటి ఆదేశాలు తమకురాలేదని.. చెప్పి రిటర్నింగ్ అధికారి గాజుగ్లాసు గుర్తు కేటాయించేశారు. అలాగే జగ్గంపేటలో జనసేనపార్టీకి చెందిన సూర్యచంద్ర ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేశారు.అక్కడ కూడా ఆయనకు గాజుగ్లాసు గుర్తు కేటాయించారు. అక్కడ కూడా వివాదాస్పదమయింది.

కూటమిలో భాగంగా జనసేనకు దక్కిన 21 అసెంబ్లీ, 2 పార్లమెంట్ స్థానాల్లో ఆ పార్టీ పోటీ చేస్తోంది. వారందరికీ గాజుగ్లాసు గుర్తే ఇచ్చారు. అయితే గాజుగ్లాసు ఫ్రీ సింబల్ కావడంతో జనసేన పోటీలో లేని నియోజకవర్గాల్లో పలువురు స్వతంత్ర అభ్యర్థులకు ఇదే గుర్తు ఇచ్చేయడం గమనార్హం.

గాజుగ్లాసు గుర్తు మరెవరికీ కేటాయించొద్దని కూటమి నేతలు పదే పదే ఈసీకి విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. గాజుగ్లాసు గుర్తును జనసేనకు కామన్ సింబల్‌గా గుర్తిస్తున్నామని, ఆ పార్టీ పోటీలో లేనిచోట వేరే ఎవరికీ కేటాయించే పరిస్థితి లేదని ఆదివారం నాడు ఎన్నికల సంఘం ప్రకటించింది. కానీ కొంత మంది రిటర్నింగ్ అధికారులు మాత్రం గాజుగ్లాసు గుర్తును కేటాయించడం.. అదీ కూడా కొన్నిప్రత్యేకమైన నియోజకవర్గాల్లో కేటాయించడం వివాదాస్పదంగా మారింది. ఈ అంశంపై ఈసీ స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఈ గుర్తును జనసేనకు రిజర్వ్ చేస్తే ఇప్పటికే కేటాయించిన వారికి మార్పులు చేస్తారు. దీనిపై కూటమి నేతలు మరో సారి కోర్టులు, కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కలవడానికి సిద్ధమవుతున్నారు. ఇదంతా జగన్ ఆడుతున్న జగన్నాటకం అని కూటమి నేతలు ఆరోపిస్తున్నారు.

విజయనగరం (ఇండిపెండెంట్ అభ్యర్థి మీసాల గీత), మైలవరం (ఇండిపెండెంట్ అభ్యర్థి వల్లభనేని నాగ పవన్‌కుమార్), విజయవాడ సెంట్రల్ (ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి అభ్యర్థి గొల్లపల్లి ఫణిరాజ్), టెక్కలి(స్వతంత్ర అభ్యర్థి అట్టాడ రాజేష్), జగ్గంపేట (స్వతంత్ర అభ్యర్థి పాఠంశెట్టి సూర్యచంద్ర), పెదకూరపాడు(ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు కుమారుడు నంబూరు కళ్యాణ్‌బాబు), గన్నవరం (స్వతంత్రఅభ్యర్థి వల్లభనేని వంశీమోహన కృష్ణ), అనకాపల్లి లోక్‌సభ (దళిత బహుజన పార్టీకి చెందిన వడ్లమూరి కృష్ణ స్వరూప), మంగళగిరి (ఇండిపెండెంట్ అభ్యరిరావు సుబ్రహ్మణ్యం), మదనపల్లె (ఇండిపెండెంట్ అభ్యర్థి షాజహాన్) నియోజకవర్గాల్లో అక్కడి ఆర్వోలు స్వతంత్ర అభ్యర్థులకు గాజుగ్లాసు గుర్తును కేటాయించారు.

## టీడీపీ నుంచి పలువురు సస్పెన్షన్

అమరావతి: పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించిన పలువురు నేతలపై టీడీపీ అధిష్టానం వేటు వేసింది. తెలుగుదేశం పార్టీ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించిన అరకు నియోజకవర్గానికి చెందిన సివేరి అబ్రహాం, విజయనగరం నియోజకవర్గానికి చెందిన మీసాల గీత, అమలాపురం నియోజకవర్గానికి చెందిన పరమట శ్యాంకుమార్, పోలవరం నియోజకవర్గానికి చెందిన ముడియం సూర్యచంద్రరావు, ఉండి నియోజకవర్గానికి చెందిన వేటుకూరి వెంకట శివరామరాజు, సత్యవేడు నియోజకవర్గానికి చెందిన జడ్డా రాజశేఖర్‌లను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

## టూకీగా..

### టీడీపీలోకి పోసాని సోదరుడి కుమారుడు

అమరావతి: ప్రముఖ సినీ నటుడు, వైసీపీ నేత పోసాని కృష్ణ మురళి సోదరుడి కుమారుడు యోగేంద్రనాథ్ పోసాని సోమవారం టీడీపీలో చేరారు. చంద్రబాబు ఆయనకు పార్టీ కండువా కప్పి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని యోగేంద్రనాథ్ ప్రశంసించారు. ఆయన ముందుచూపు ఏపీ అభివృద్ధికి అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ కారణంగానే తాను టీడీపీలో చేరినట్టు తెలిపారు. టీడీపీలో చేరిక తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని వ్యాఖ్యానించారు. యూకేలో వ్యాపారవేత్తగా ఉన్న యోగేంద్రనాథ్ హైదరాబాద్‌లోనూ తన వ్యాపారాలను విస్తరిస్తున్నారు. వైసీపీ నేత పోసాని కృష్ణ మురళి టీడీపీపై తరచూ విమర్శలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన సోదరుడి కుమారుడు టీడీపీవైపు మొగ్గు చూపడం ఆసక్తికరంగా మారింది.

### తప్పును ఎక్కువ కాలం కప్పిపుచ్చలేరు

*- జగన్‌పై బ్రదర్ అనిల్ వ్యాఖ్యలు*

కడప: ఒక తప్పును ఎక్కువ కాలం కప్పిఉంచలేరని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల భర్త, ప్రముఖ క్రైస్తవ మత ప్రబోధకుడు బ్రదర్ అనిల్ కుమార్ అన్నారు. కడప జిల్లా బద్వేలులో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తప్పును కప్పిపుచ్చాలని చూస్తే, ఇవాళ కాకపోతే రేపైనా వాళ్లకి ఆ ప్రభావం తగులుతుందని వివేకా హత్యను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. దేవుడు పదవి ఇచ్చింది న్యాయం చేయడానికి మాత్రమే అని, తప్పులు కప్పిపుచ్చడానికి కాదని బ్రదర్ అనిల్ కుమార్ స్పష్టం చేశారు. రాజకీయంలో అయినా, దైనందిన జీవితంలో అయినా అన్యాయం అన్యాయమే. అన్యాయం చేసినవాడికి శిక్ష తప్పదు. ఇక్కడ మేనేజ్ చేసుకున్నాంలే అనుకున్నా దేవుడి వద్ద మేనేజ్ చేసుకోలేరన్నారు. దేవుడు న్యాయం వైపే ఉంటాడన్నారు. వివేకా చాలా మంచి మనిషి అని, ఆయన హత్య బాధాకరమన్నారు.

### టీడీపీ చంద్రగిరి అభ్యర్థి పులివర్తి నానికి భద్రత కల్పించాలని హైకోర్టు ఆదేశం

అమరావతి: చంద్రగిరి టీడీపీ అభ్యర్థి పులివర్తి నానికి 1 ప్లస్ 1 భద్రత కల్పించాలని ఏపీ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఆయన కుటుంబ సభ్యులకు కూడా భద్రత కల్పించాలని ఆదేశాలు జారీ చేసింది. తనకు, తన కుటుంబ సభ్యులకు హాని ఉన్నందను భద్రత కల్పించాలని హైకోర్టులో నాని పిటిషన్ వేశారు. భద్రత కల్పించాలని జిల్లా ఎస్పీని కోరినా కల్పించలేదని పిటిషన్‌లో తెలిపారు. పులివర్తి నాని తరపున న్యాయవాది ఉమేశ్ చంద్ర వాదనలు వినిపించారు. గతంలో హైకోర్టు ఆదేశాలతో పులివర్తి నానికి 2 ప్లస్ 2 భద్రత కల్పించారని... ఆ తర్వాత తొలగించారని వాదనల సందర్భంగా కోర్టుకు ఉమేశ్ చంద్ర తెలిపారు. భద్రత కల్పించాలని ఎస్పీని కోరినా స్పందించలేదని చెప్పారు. వాదనలు విన్న హైకోర్టు నానికి 1 ప్లస్ 1 భద్రత కల్పించాలని ఆదేశించింది.

### అమిత్ షా హెలికాప్టర్‌కు త్రుటిలో తప్పిన ప్రమాదం

*- టేకాఫ్ సమయంలో కొద్దిసేపు నియంత్రణ కోల్పోయిన వైనం*

బెగుసరాయ్: కేంద్ర హోంమంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా ప్రయాణించిన హెలికాప్టర్‌కు త్రుటిలో ప్రమాదం తప్పింది. హెలికాప్టర్ టేకాఫ్ తీసుకుంటున్న సమయంలో కొన్ని క్షణాలపాటు నియంత్రణ కోల్పోయింది. ఈ ఘటనలో బీహార్‌లో సోమవారం జరిగింది. ఎన్నికల ర్యాలీలో పాల్గొనేందుకు రాష్ట్రంలోని బెగుసరాయ్‌కు వెళ్లిన అమిత్ షాకు తిరుగు ప్రయాణంలో ఈ పరిణామం ఎదురైంది. వైరల్‌గా మారిన ఈ వీడియో ప్రకారం.. టేకాఫ్ తీసుకుంటున్న సమయంలో హెలికాప్టర్ కుడివైపునకు కొద్దిమేర వాలింది. నేలను తాకుతున్నట్టుగానే అనిపించింది. అయితే పైలెట్ తిరిగి నియంత్రణ సాధించడంతో హెలికాప్టర్ వెళ్లాల్సిన దిశలో బయలుదేరి వెళ్లింది. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# పింఛన్లపై సీఎస్ జగన్నాటకం

## బ్యాంకు ఖాతాల్లో పింఛన్ల పంపిణీ నిర్ణయంపై సీఈఓకు టీడీపీ నేతల ఫిర్యాదు



- జగన్‌రెడ్డికి రాజకీయ లబ్ధి చేకూర్చేందుకే సీఎస్ జవహర్ రెడ్డి ఆరాటం
- మండుటెండల్లో వృద్ధులను బ్యాంకుల చుట్టూ తిప్పాలని కుట్ర
- ఒక్కరు మృతి చెందినా పూర్తి బాధ్యత జగన్‌రెడ్డిదే
- ప్రతిపక్ష నేతలు, ప్రచార వాహనాలపై దాడులు.. చోద్యం చూస్తున్న ఆర్వోలు, పోలీసులు

అమరావతి(చైతన్యరథం): ఇంటి వద్దకే వెళ్ళి పింఛన్ పంపిణీ చేసే అవకాశమున్నా లబ్దిదారులను ఇబ్బందులు పెట్టాలనే దురుద్దేశంతోనే బ్యాంకుల్లో జమ వేస్తామని ప్రభుత్వం చెబుతోందని టీడీపీ నేతలు మండిపడ్డారు. జగన్‌రెడ్డికి రాజకీయ లబ్ధి చేకూర్చేందుకే సీఎస్ జవహర్‌రెడ్డి ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి(సీఈఓ) ముకేష్‌కుమార్ మీనాకు ఫిర్యాదు చేశారు. అదే విధంగా వివిధ ప్రాంతాల్లో నాలుగు ఎన్డీఏ ప్రచార వాహనాలు ధ్వంసం చేయటంపైనా, రాప్తాడు నియోజకవర్గంలో ఇద్దరు దళిత నాయకులు, ఒక బీసీ నాయకుడిపై వైసీపీ నాయకులు దాడి చేయటంపైనా సీఈఓకు ఫిర్యాదు చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడారు.

### జగన్‌రెడ్డికి లబ్ధి చేకూర్చేలా సీఎస్ తీరు: వర్ల రామయ్య

పింఛన్‌దారుల ప్రాణాలు తీయడానికి సీఎస్ జవహర్‌రెడ్డి కుట్ర పన్నారని వర్ల రామయ్య దుయ్యబట్టారు. దుర్మార్గపు ప్రభుత్వ నిర్ణయాల కారణంగా పింఛన్‌దారుల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లుగా మారిందన్నారు. 65 లక్షల పింఛన్‌దారుల్లో 49 లక్షల మందికి బ్యాంకు ఖాతాల్లో పింఛన్ జమ వేస్తామనడం దుర్మార్గం. ఎంతమంది ప్రాణాలు పోయినా పట్టించుకోము.. జగన్‌రెడ్డి రాజకీయ ప్రయోజనాలే మాకు ముఖ్యం అన్నట్లుగా సీఎస్ జవహర్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్ళి పింఛన్ పంపిణీ చేయాలని మేము ఎన్నిసార్లు కోరినా జగన్ రెడ్డికి ఎన్నికల్లో లబ్ధి చేకూర్చాలనే దుర్మార్గపు ఆలోచనతో సీఎస్ జవహర్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. దీనిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వర్ల స్పష్టం చేశారు.

### వైసీపీ తొత్తుల్లా పోలీసులు

పోలింగ్ తేదీ సమీపిస్తున్నా కూడా రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడడంలో పోలీసులు వైఫల్యం చెందుతున్నారు. రాప్తాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని వీడి వైసీపీలోకి రావాలని ఇద్దరుదళిత యువకులను అధికారపార్టీ నేతలు చావగొట్టి స్థానిక వైసీపీ ఎమ్మెల్యే ఇంటికి తీసుకువెళ్ళి చిత్రహింసలు పెట్టారు. ఇదే మిటని ప్రశ్నించిన ఓ బీసీ నాయకుడిపై ఇష్టానుసారంగా దాడి చేశారు. న్యాయాన్ని కాపాడాల్సిన పోలీసులు ఎమ్మెల్యేకు సెల్యూట్‌చేసి వెళ్ళిపోయారు. రాష్ట్రంలోని వేరువేరు ప్రాంతాల్లో ఇప్పటికి ఎన్డీఏ కూటమికి చెందిన నాలుగు ప్రచార రథాలను అధికార పార్టీ మూకలు తగులబెట్టారు. ఈ సంఘటనలపై కూడా పోలీసులు స్పందించటం లేదు. వైసీపీ నాయకులకు చట్టాలు వర్తించడం లేదని ఈసీకి ఫిర్యాదు చేశామని వర్ల తెలిపారు.

### పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలి

రాష్ట్రానికి చెందిన వెయ్యి మంది స్పెషల్ పోలీసు అధికారులు మహారాష్ట్రలో ఎన్నికల విధులకు వెళ్లారు. మన రాష్ట్రంలో మే 13న జరగబోయే ఎన్నికల్లో వారు ఓటు హక్కు వినియోగించుకోలేరు. కాబట్టి వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సౌకర్యం కల్పించాలి. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకునేలా చర్యలు తీసుకోవాలి. మహారాష్ట్రలో ఎన్నికల విధుల్లో ఉన్న వెయ్యి మంది మన రాష్ట్రానికి చెందిన పోలీసు అధికారులకు పోస్టల్ బ్యాలెట్ ఇవ్వని పక్షంలో మే 13 పోలింగ్ రోజున ఇక్కడికి వచ్చి వారు ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకాశం కల్పించాలని సీఈఓకు విజ్ఞప్తి చేశామని వర్ల తెలియజేశారు.

### ప్రజాక్షేత్రంలో తెల్చుకుందాం రా...!

దొడ్డి దారుల్లో కుయుక్తులు, కుట్రలతో అధికారం నిలబెట్టుకోవాలనే పగటి కలలను జగన్‌రెడ్డి మానుకోవాలి. నిజంగా ధైర్యముంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం. గులకరాయి తగిలింది, నుదిటికి గాయమైందని ప్లాస్టర్ వేసుకొని జనాలను మభ్యపెట్టేందుకు జగన్‌రెడ్డి ప్రయత్నించారు. కానీ జగన్‌రెడ్డి మోసాలను రాష్ట్ర ప్రజలు గ్రహించారు. దీంతో చేసేది లేక నుదిటిపై ప్లాస్టర్‌ను తీసేశారు. గాయమైన అనవాలు కూడా జగన్‌రెడ్డి నుదిటిపై లేదని వర్ల అన్నారు.

### సీఎం, సీఎస్, సెర్ప్ అధికారులదే బాధ్యత: దేవినేని

అందుబాటులో ఉన్న మూడున్నర లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులతో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్ళి పింఛన్ పంపిణీ చేయవచ్చు.. కానీ దురుద్దేశపూర్వకంగానే సీఎస్ జవహర్‌రెడ్డి దుర్మార్గపు నిర్ణయాలు తీసుకుంటున్నారని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. గతంలో కలెక్టర్‌లతో జరిపిన వీడియో కాన్ఫరెన్స్‌లో బ్యాంక్‌ల ద్వారా పింఛన్‌లు ఇవ్వడం కష్టమని, కుదరదని, పింఛన్‌దారులు ఇబ్బందులు ఎదుర్కొంటారని సెర్ప్ సీఈఓ, ఇతర అధికారులు మొదట చెప్పినా కూడా 10 రోజుల్లో వారు మాట మార్చి బ్యాంకుల ద్వారానే పింఛన్లు పంపిణీ చేయాలనే నిర్ణయం తీసుకున్నారు. పింఛన్ డబ్బులు ఏ బ్యాంకు ఖాతాలో పడ్డాయో లబ్ధిదారులు సచివాలయానికి వెళ్ళి తెలుసుకోవాలని ఆదేశాలివ్వడం దుర్మార్గం. శవ రాజకీయాల కోసం వృద్ధుల జీవితాలతో వైసీపీ ప్రభుత్వం ఆడుకుంటోంది. ఏప్రిల్ నెలలో పింఛన్ల పంపిణీ సందర్భంగా 33 మంది వృద్ధులను పొట్టన పెట్టుకొని జగన్‌రెడ్డి ప్రభుత్వం ఆడిన డ్రామాను రాష్ట్ర ప్రజలు గమనించారు. ఈసారి పింఛన్ పంపిణీ వ్యవహారంలో ఏ ఒక్క మరణం సంభవించినా అది సర్కారీ హత్యగానే భావించాల్సి ఉంటుంది. అందుకు పూర్తి బాధ్యత సీఎం జగన్‌రెడ్డి, సీఎస్ జవహర్‌రెడ్డి, సెర్ప్ సీఈవో మురళీధర్‌రెడ్డే బాధ్యత వహించాలని దేవినేని హెచ్చరించారు.

### అధికారులు ఏమి చేస్తున్నారు?

వైసీపీలో చేరేందుకు నిరాకరించిన ఇద్దరు తెలుగుదేశం పార్టీ దళిత నాయకులను కొట్టడమే కాకుండా ఇదేమిటని ప్రశ్నించిన బీసీ నాయకుడిపై కూడా కిరాతకంగా దాడి చేశారు. నాలుగు ప్రచార వాహనాలను ధ్వంసం చేశారు. ప్రతిపక్షాలపై ఇన్ని దాడులు జరుగుతున్నా రిటర్నింగ్ అధికారులు(ఆర్వోలు), పోలీసులు ఏమిచేస్తున్నారో అర్థం కావడం లేదు. వీటన్నిటిపై సీఈఓకు ఫిర్యాదు చేశాము. మంగళవారం రాష్ట్రానికి రానున్న పోలీసు పరిశీలకుడిని కూడా కలిసి ఫిర్యాదు చేస్తామని దేవినేని ఉమా తెలిపారు.

సీఈఓను కలిసినవారిలో శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవిరావు, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు, తదితరులు ఉన్నారు.



చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### ఆకలి అగచాట్లు!?

[illegible]

# అసెంబ్లీ.. పరువు తీసేశారు!

[illegible]

[illegible]

నీరుకొండ ప్రసాద్


[illegible]

ప్రతిపక్ష నాయకుడిని దూషించడంలో తమ స్థాయిని మరచి వ్యవహరించారు. భావితరాలకు వారు వాడే భాష ద్వారా ఎలాంటి సందేశం ఇస్తున్నామన్న స్పృహలేకుండా మాట్లాడారు. 'అసెంబ్లీలో తమతో తిట్లు తినే పరిస్థితి తెచ్చుకోవద్దని' ఒక మంత్రి, 'ప్రతిపక్షమున్నప్పుడే ప్రశ్నిస్తే సమాధానం చెప్పం, తిట్ల దండకం ఎత్తుకుంటామని' ఇంకో మంత్రి హెచ్చరించిన ఉదంతాలకు బహుశ ఏపీ అసెంబ్లీ ఒక్కటే వేదికైవుంటుంది. సభా సంప్రదాయాలు కాపాడాల్సిన స్పీకర్ విపక్షనేత పట్ల అమర్యాదగా వ్యవహరించారంటే, ఐదేళ్ల కాలంలో జరిగిన కొట్లాటల్లైనా అసెంబ్లీ ఎంత మర్యాదగా నడుచుకుంది? అసెంబ్లీ ప్రతిష్టను పాలకపక్షం ఎంతగొప్పగా కాపాడాలో అర్థం చేసుకోవచ్చు.

## మాటకు మాట



**చంద్రబాబుని నమ్మడమంటే కొండచిలువ నోట్లో తలపెట్టినట్లే: జగన్‌రెడ్డి**



[illegible]

చైతన్యరథం

# మీకు సేవలు చేసుకుంటాం.. మా మామయ్యని గెలిపించండి

- మాగుంట చందన రెడ్డి పిలుపు





ఒంగోలు చైతన్యరథం: కొండేపిలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో సోమవారం జరిగిన తెలుగుదేశం మహిళా భేరి కార్యక్రమంలో ఎన్డీఏ ఉమ్మడి తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంటు అభ్యర్థి బాగుంట శ్రీనివాసులు రెడ్డి కోడలు మాగుంట రాఘవ రెడ్డి సతీమణి చందన రెడ్డి మాట్లాడుతూ మాగుంట సుబ్బరామిరెడ్డి 16 జూనియర్ కాలేజీలు, మూడు డిగ్రీ కాలేజీలు కట్టించి మారుమూల గ్రామాల ఆడపిల్లలకు విద్య అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు.అందరి దాహార్తిని తీర్చడం కోసం మంచినీరు అందించామని, ఇప్పటికీ అందిస్తూనే ఉన్నామన్నారు. మహిళలు వాళ్ల కాళ్ళమీద వాళ్ళు నిలబడేలా కుట్టు మిషన్ల ద్వారా ఉపాధి కల్పించి ప్రోత్సహించారన్నారు. 2001లో కొమరోలులో మొదలుపెట్టిన ఈ మహిళల ఉపాధి కార్యక్రమం నేడు విజయవంతం అయ్యింది అన్నారు.20 మందితో ప్రారంభమయ్యి ఈరోజు 20 సెంటర్లుగా విస్తరించాయన్నారు.విద్యార్థులకు చదివే కాదు ఆటలు కూడా ఉండాలని ఆటల్లో ఉత్సాహం ఉన్న వాళ్లకి ఆర్థిక ప్రోత్సాహం అందించమన్నారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి సేవలు కొనసాగిస్తూ జిల్లా ప్రజల ఆదరాభిమానాలు పొందుతూనే ఉన్నారని, మాగుంట కుటుంబం ప్రజా సేవకు అంకితమై పనిచేస్తుందని,నిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ నిశ్వార్థంగా పనిచేస్తుందన్నారు. టీడీపీ మహిళల ఔన్నత్యాన్ని పెంచే అభివృద్ధి,సంక్షేమ పార్టీ అన్నారు.మే 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికలలో టిడిపి, జనసేన, బిజెపి ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థులుగా ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులు రెడ్డిని, కొండేపి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా బాల వీరాంజనేయ స్వామి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మీకు సేవలు చేసుకుంటాం గెలిపించండని అందరికీ రెండు చేతులు జోడించి ప్రార్థించారు. కార్యక్రమంలో కొండపి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి డాక్టర్ డోల బాల వీరాంజనేయ స్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య,మాజీ శాసన సభ్యులు గుండపనేని అచ్యుత్ కుమార్,వంగపూడి రజిత, అంగన్ వాడి, సాధికారత కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత, మాగుంట శ్రీనివాసులు రెడ్డి మరదలు శశికళ, మేనకోడళ్ళు ప్రణతి, రజిత, క్షత్రియ, టీడీపీ అధికార ప్రతినిధి జ్యోత్స్న, ఉప్పలపాటి నాగేంద్రం,శ్రీమతి రాయపాటి సీతమ్మ, బొద్దులూరి ప్రసన్న లక్ష్మి, మంగపాటి ప్రశాంతి, తోకల భారతి, ఆరికట్ల శ్రీదేవి భారీ స్థాయిలో టీడీపీ, జనసేన, బీజేపీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సుబ్బారెడ్డి మార్కెట్‌లో అత్యాధునిక వసతులు కల్పిస్తాం

*వేమిరెడ్డి, నారాయణ, కోటంరెడ్డి హామీ - అడుగడుగునా స్వాగతం పలికిన వ్యాపారస్థులు*



నెల్లూరు చైతన్యరథం: ఏపీ సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్‌లో వ్యాపారస్తులు, ప్రజలు, ఇతర వర్గాల వాళ్లు పడుతున్న సమస్యలను పరిష్కరిస్తామని నెల్లూరు పార్లమెంట్ ఎన్డీఏ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ, రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో కలిసి ఏపీ సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారస్థులు నేతలకు ఘన స్వాగతం పలికారు. అనంతరం నేతలు మార్కెట్ మొత్తం కలియదిరుగుతూ.. వాళ్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టీడీపీ ప్రభుత్వం వస్తే జరిగే మేలును వారికి వివరించారు.

ఈ సందర్భంగా వేమిరెడ్డి కొనుగోలు దారులు, వ్యాపారస్థులతో మాట్లాడుతూ.. గత ఐదేళ్ల కాలంలో కనివిని ఎరుగని రీతిలో నిత్యావసర ధరలు పెరిగాయని అన్నారు. ప్రజలపై భారం తగ్గి, నిత్యావసర సరకుల ధరలు తగ్గాలంటే తప్పకుండా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. ఈ సందర్భంగా టీడీపీ అధికారంలోకి వస్తే చేసే సంక్షేమ పాలన గురించి ప్రజలకు వివరించారు. ప్రజలు సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా తనను, సిటీ ఎమ్మెల్యేగా నారాయణను, రూరల్ ఎమ్మెల్యేగా కోటంరెడ్డిని గెలిపించాలని కోరారు.

పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. ఒకచేత్తో పది రూపాయలు ఇచ్చి మరో చేత్తో వంద రూపాయలు లాక్కునే ఈ దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపే సమయం వచ్చిందన్నారు. ప్రజలకు మంచి చేసే టీడీపీని ఆదరించాలని సూచించారు.

కోటంరెడ్డి మాట్లాడుతూ... నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అని, అతి త్వరలో ప్రజల ఆకాంక్ష నెరవేరబోతోందని వ్యాఖ్యానించారు.

# మోసకారి సంక్షేమ పథకాలతో సాధించేమీ లేదు: నల్లారి

- ప్రచారంలో కూటమి పార్టీ అభ్యర్థి నల్లారి కిషోర్‌కు అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు



కె.వి. పల్లి చైతన్యరథం: వైసీపీ మ్యానిఫెస్టోలో ప్రవేశ పెట్టనున్న సత్తాలేని సంక్షేమ పథకాలతో సాదించేది ఏమిలేదని గతంలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయని జగన్మోహన్ రెడ్డికి ప్రజలు నమ్మి ఓట్లు వేసి పరిస్థితి లేదని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ టీడీపీ, బిజెపి,జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి, నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కె.వి. పల్లి మండలంలోని సొరకాయల పేట గ్రామం, మిన్నం రెడ్డి గారి పల్లి, గోరంట్ల పల్లి, మారెళ్ల, వగళ్ల, నారమాకులపల్లి, తదితర ప్రాంతాల్లో బాబు షూరిటీ-భవిషత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని ప్రచారం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ వృద్ధాపకులు, వితంతువులకు మూడు వేలు పెన్షన్ ఇస్తానన్న జగన్మోహన్ రెడ్డి సంవత్సరానికి 250 చొప్పున ఐదేళ్లకు విడతల వారీగా ఇచ్చారన్నారు. కొత్తగా మ్యానిఫెస్టోలో ఐదు వందలు పెంచుతూ రెండు విడతలుగా ఇస్తానని అదే తంతు మొదలు పెట్టారన్నారు. దుల్హన్ పథకం, పెళ్లికానుక లాంటి పథకాలకు మరొక్క సారి 10వ తరగతి విద్యార్హతపెట్టి పేదలకు మోసం చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. మద్యం రద్దు చేసి ఓట్లు అడుగాతానన్న జగన్ నాసి రకం మద్యం ఏరులై పారిస్తూ పేదలు, రోజువారీ కార్మికుల జీవితాలు సర్వనాశనం చేస్తున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో కూటమి పార్టీ అధికారంలోకి రాగానే ఏప్రిల్ నెలనుండి వెయ్యి రూపాయలు పెంచుతూ జులై నెల్లో ఒకే సారి ఏడు వేలు అందిస్తూ ప్రతి నెల నాలుగు వేలరూపాయలు ఇంటివద్దకే చేరుస్తా మన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే ఎలాంటి నిబంధనలు లేకుండా కులమతాలకు అతీతంగా అర్హులైనవారందరికి దుల్హన్ పథకం, పెళ్లికానుక లాంటి పథకాలు అందరికి అంద జేస్తామని అన్నారు. నల్లారి కిషోర్‌కు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. అందులో భాగంగానే రోజురోజుకు వైసీపీ నుండి వలసలు జోరుగా ఊపందు కొంటున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, త్రాగునీరు లాంటి అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతామని అన్నారు. రాజంపేట పార్లమెంట్ కూటమి ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కిషోర్ కుమార్ రెడ్డి గెలుపు తథ్యం అంటూ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

పార్టీలో చేరిన ముస్లిం సోదరులతో "పులివర్తి నాని"



చంద్రగిరి (చైతన్యరథం): నాపై మీరు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. సోమవారం పాకాల మండలం, మొగరాలకు చెందిన ముస్లిం సోదరులు తిరుపతి రూరల్ మండలం, రఘునాథ్ రిసార్ట్స్ లోని పార్టీ కార్యాలయంలో పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన ముస్లీం సోదరులు మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి కాకపోతే రాష్ట్రాన్ని అమ్మేస్తారని అన్నారు. గతంలో ఎప్పుడూ లేనంత మెజార్టీని మొగరాల బూతులో తీసుకువస్తామని తెలిపారు. మనస్పర్థలు వీడి అందరం కలిసి కట్టుగా ఉంటామని చెప్పారు. గ్రామ సమస్యలు పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని పులివర్తి నాని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో పఠాన్, అన్వర్ భాష, ముస్తఫా, హొసూరు భాష, అబ్బాస్, సయ్యద్ కరీం, మస్తాన్, మహమ్మద్ దిల్, బషీర్, మునాఫ్, పిరం సాహెబ్, హుస్సేన్, సుభాన్, సెహద్, హిబ్రం, దాండ్ బాషా, మహబూబ్ బాషా, దావూద్, హుస్సేన్, గౌసుర్ భాష, పీరా, కాజా తదితరులు ఉన్నారు.

# శ్రీకాళహస్తిని అభివృద్ధి చేసి చూపిస్తా: బొజ్జల సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి చైతన్యరథం : ఉమ్మడి కూటమి శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీకాళహస్తి ని ఏవిధంగా అభివృద్ధి చేస్తారో వివరిస్తూ తన సొంత మేనిఫెస్టోని విడుదల చేశారు. నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి గురించి తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోరుకునే ప్రజలు ఈ సారీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు, ఈ సందర్భంగా బొజ్జలసుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. గత ఐదేళ్లలో స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఒక్క పరిశ్రమను కూడా శ్రీకాళహస్తి నియోజకవర్గానికి తీసుకుని రాలేదని, ఇప్పుడు నియోజకవర్గంలో ఉన్న పరిశ్రమలన్నీ, అదేవిధంగా శ్రీకాళహస్తిలో జరిగిన అభివృద్ధి పనులన్నీ తన తండ్రి మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి చేసిందని ప్రజలకు గుర్తు చేశారు, నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా తన తండ్రి మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అభివృద్ధి చేసిన మాట వాస్తవమా కాదా అంటూ ఆయన నియోజకవర్గం లోని ప్రజలను ప్రశ్నించారు, తాను కూడా తన తండ్రిలాగ గెలిచిన వెంటనే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే విధంగా మేనిఫెస్టో సిద్ధం చేసుకున్నానని, ఈ మేనిఫెస్టో ద్వారా శ్రీకాళహస్తి దేవస్థానం ప్రతిష్టను దశదిశల వ్యాప్తి చెందే విధంగా ఆన్లైన్ సేవలను తీసుకొని వస్తానని, దేవస్థానం మాస్టర్ ప్లాన్ అమలుపరిచే విధంగా కార్యాచరణ చేపడతామని, ఎస్ ఎస్ కెనాల్ , అదేవిధంగా బాలాజీ రిజర్వాయర్ ను తీసుకొని వస్తానని, నియోజకవర్గంలో ఎక్కడ నీటి కొరత లేకుండా చూసుకుంటా నని, నియోజకవర్గంలో 55,000 మందికి ఇల్లులు లేక ఇబ్బంది పడుతున్నారని, వారికి సొంత ఇల్లు కట్టించే విధంగా కార్యాచరణ చేపడతానని, నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ కేంద్ర కార్యాలయాలు ఏర్పాటు చేస్తానని, ఈ స్కిల్ డెవలప్మెంట్ కార్యాలయాల్లో ఉత్తీర్ణైన నిరుద్యోగ యువతకు, శ్రీకాళహస్తిలోని పరిశ్రమల్లో 35% ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని, స్వర్ణముఖి ప్రక్షాళన ఇలాంటి అనేక సంక్షేమ పథకాలతో, రైతన్నలకు అండగా, మహిళలకు సోదరుడుగా అండగా ఉంటానని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు నేను సంసిద్ధంగా ఉన్నానని, నియోజకవర్గ అభివృద్ధిని కోరుకుంటున్నా ప్రతి ఒక్క ఓటరు సైకిల్ గుర్తుపై ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆయన ప్రజలు అభ్యర్థించారు.



## నందమూరి వసుంధర విస్తృతంగా ఎన్నికల ప్రచారం

హిందూపురం చైతన్యరథం : పట్టణములోని శ్రీకంఠపురంలో నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర ఎన్నికలలో ప్రచారం ముమ్మరం చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగింటి ఆడపడుచులకు టీడీపి పార్టీ ఎంతో మేలు చేయాలని సంకల్ప బలముతో ముందుకు వెళ్తుందని అన్ని వర్గాల ప్రజలకు సహాయపడే పార్టీ టీడీపి అని స్పష్టం చేసారు. అన్న నందమూరి తారకరామారావు ఆదరించినట్లు ఇప్పుడు నందమూరి బాలకృష్ణను ఎంతో ఆదరిస్తున్నారని అందుకు ఎంతో రుణపడి ఉన్నామని చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి అవసరమని ఆమె పేర్కొన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ఘనత టీడీపి దే అని పేర్కొన్నారు మీ పవిత్రమైన ఓటు సైకిల్ గుర్తుకు వేసి నందమూరి బాలయ్య ను శాసన సభ్యులుగా గెలిపించాలని వినమ్రతతో మీకు చేతులు జోడించి ప్రార్థిస్తున్నాను.

## యువత భవిష్యత్‌కి బాబు గ్యారెంటీ

- టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి కక్ష రాజకీయాలు, వేధింపులు తప్ప ఈ రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసి, ఉద్యోగాల పేరుతో వాలంటీర్లను ఇచ్చి వంచిన చేసిన జగన్‌రెడ్డిని గద్దె దించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకుంటే యువత భవిష్యత్‌కు గ్యారెంటీ దొరుకుతుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం 37వ డివిజన్‌లోని రామన్నపేట, కొరిటెపాడు, 43వ వార్డులో కళ్యాణి రోడ్, విద్యానగర్ 1వ లైన్, 19వ డివిజన్ నల్లచెరువులో గళ్ళా మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వ హయాంలో వ్యవస్థలన్ని నాశనం అయ్యాయని, కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు వేరే రాష్ట్రాలకు తరలించారని, మళ్లీ ఈ రాష్ట్రం బాగుపడాలన్న యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు రావాలన్నా చంద్రబాబు నాయుడు లాంటి సమర్థుడైన నాయకుడిని ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. మహానాడు వేదికగా చంద్రబాబు విడుదల చేసిన మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, డేగల ప్రభాకర్ కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వరావు,ముత్తినేని రాజేష్, రాళ్ల బండి రామరాజు, లాల్ వజీర్, ఆర్.వి నారాయణ, మానం రవీంద్ర వెంకటరమణ, బీజేపీ తిరుపతిరావు, అలవల అంజిరెడ్డి, జనసేన నారదాసు,రామ చంద్రప్రసాద్,ఇమ్మడి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పాలనలోనే అభివృద్ధి : బీటెక్ రవి



పులివెందుల చైతన్యరథం: సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, టీడీపీతోనే అభివృద్ధి జరుగుతుందని టీడీపీ పులివెందుల శాసన సభ అభ్యర్థి మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన పులివెందుల పట్టణంలోని ఇస్లాంపురం వీధిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. బీటెక్ రవి దంపతులు ఇద్దరు ఇంటింటిని తిరుగుతూ తెలుగుదేశం పార్టీ మహిళల కోసం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపిస్తే పులివెందుల ప్రాంత ప్రజలకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ పులివెందుల ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో టిడిపి నాయకులు నల్లగారి భాస్కర్ రెడ్డి, మహబూబ్ బాషా, కాసిం వల్లి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో బ్రహ్మణులకు ఏమాత్రం భద్రత లేదు

- నిత్యం దాడులకు పాల్పడుతూ అరాచకం సృష్టిస్తున్న వైసీపీకి తగిన బుద్ధి చెప్పాలి
- టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చి రామ్‌ప్రసాద్ పిలుపు



నరసరావుపేట (చైతన్యరథం): రాష్ట్రంలోని బ్రాహ్మణులకు వ్యతిరేకంగా అనేక నిర్ణయాలు తీసుకున్న ముఖ్యమంత్రి జగన్ బ్రాహ్మణ ద్రోహి అని టీడీపీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చి రామ్‌ప్రసాద్ అన్నారు. ఆదివారం గుంటూరు, నరసరావుపేటలలో నిర్వహించిన బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో ఎన్డీయే కూటమి అభ్యర్థులు పెమ్మసాని చంద్రశేఖర్, గళ్లా మాధవి, చదలవాడ అరవిందబాబు, టీడీపీ సీనియర్ నేత ఏవి రమణలతో కలిసి బుచ్చిరామ్ ప్రసాద్ పాల్గొన్నారు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అర్చకులు, బ్రాహ్మణులపై దాడులు పెరిగియని అన్నారు. ప్రజలందరూ బాగుండాలని పూజలు చేసే వారిపై దాడులకు పాల్పడటం దారుణమన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్‌కు బడ్జెట్‌లో నాలుగేళ్లలో రూ.800 కోట్లు కేటాయించినప్పటికీ, వాటిని నవరత్నాల పథకాలకు పక్కదారి పట్టించి బ్రాహ్మణులకు అన్యాయం చేశారని మండిపడ్డారు. తొలిసారి బ్రాహ్మణ కార్పొరేషన్ ప్రారంభించి బ్రాహ్మణ సంక్షేమానికి కృషి చేసిన చంద్రబాబు విజనరీ చూసి మరో పది రాష్ట్రాల్లో బ్రాహ్మణ కార్పొరేషన్లు వెలిసాయన్నారు. జగన్ హిందూ ధర్మాన్ని నాశనం చేస్తున్న దుర్మార్గుడు అని, బ్రాహ్మణ సంక్షేమానికి గతంలో ఏటా రూ.100 కోట్లకు పైగా ఖర్చు చేస్తే... జగన్ రెడ్డి పాలనలో బడ్జెట్ కేటాయింపులూ లేవు, ఖర్చులూ లేవున్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఐదేళ్లలో రూ.500 కోట్లు ఖర్చు చేశామని, బ్రాహ్మణ పిల్లల చదువులకు వేదవ్యాస పథకంతో ఆర్థిక సాయం, కళ్యాణమస్తుతో పెళ్లికానుక ఇచ్చామని అన్నారు. కశ్యప-అహల్య పథకం ద్వారా అనాథ బాల బాలికలకు, వయో వృద్ధులకు, వితంతువులకు, విడాకులు తీసుకున్న ఒంటరి మహిళలకు, అవివాహితులైన మహిళలు సహా మొత్తం 46,187 మందికి రూ.2000 చొప్పున నెలవారి పించన్లు అందించామని అన్నారు. గాయత్రి విద్య పథకం ద్వారా పేద బ్రాహ్మణ విద్యార్థులకు ప్రతిభ అవార్డులు అందించామని తెలిపారు. చాణక్య పథకం ద్వారా 1500 మందికి పైగా వ్యాపార/వాణిజ్య/పారిశ్రామిక రంగాల్లో శ్రద్ధ కలిగిన వారికి సబ్సిడీతో కూడిన రుణాలు అందించడం జరిగిందన్నారు. జగన్ ప్రభుత్వంలో అర్చకులకు ఎలాంటి గౌరవం లేదని, వచ్చే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని బుచ్చిరామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవినీతి, అక్రమాలపై విచారణ జరిపిస్తా..

- మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి..



సర్వేపల్లి చైతన్యరథం: త్వరలో జరిగే ఎన్నికల్లో తమ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని.. వైసీపీ ప్రభుత్వంలో సర్వేపల్లి నియోజకవర్గంలో జరిగిన అవినీతి, అక్రమాలపై విచారణ జరిపిస్తానని మాజీ మంత్రి, సర్వేపల్లి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. పొదలకూరు మండలంలోని భోగసముద్రం, నావూరు, నావూరుపల్లి, సూరాయపాలెం గ్రామాల్లో సోమవారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు జగన్మోహన్ రెడ్డి పాలనకు, చంద్రబాబు పాలనకు తేడా చూశారని.. అందుకే వాళ్లు చంద్రబాబును ముఖ్యమంత్రి చేసేందుకు డిసైడ్ అయిపోయారని తెలిపారు. అందుకే ప్రతి చోటా టిడిపి అభ్యర్థులను ఆశీర్వదిస్తున్నారని, తప్పకుండా గెలిపిస్తారని చెప్పారు. సర్వేపల్లి నియోజకవర్గంలో గనుల్లో జరిగిన అక్రమాలపై స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ను వేస్తామని పేర్కొన్నారు. గిరిజనులు ఎస్సీలు, బీసీలకు సంబంధించిన భూములు ఏవైతే కబ్జాకు గురయ్యాయో.. తిరిగి వాటిని స్వాధీనం చేసుకుని , ఎవరి భూములను వారికి అప్పగిస్తామని చెప్పారు. దీన్ని ప్రత్యేక ప్రోగ్రాం కింద చేపడతానని తెలిపారు. ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి హోల్ సేల్ గా.. మంత్రులు రిటైల్‌గా రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. ఇరిగేషన్ సిస్టంలో 150 కోట్లు పనులు చేయకుండా స్వాహా చేశారని, వాటి మీద ఎంక్వయిరీ చేయిస్తానని తెలిపారు. నావూరు, నావూరు పల్లి, భోగసముద్రం గ్రామాలకు దక్షిణ కాలువ కింద మొదటి పంటకు నీళ్లు ఇవ్వలేదన్నారు. దీనివల్ల రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని తెలిపారు.సూరాయపాలెం గ్రామంలో 36 ఎకరాల మేత పోరంబోకు ను కబ్జా చేశారని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, వీటిని వెనక్కి తీసుకొని పేదలకు పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్డీయే గెలుపు తథ్యం..

- ప్రత్తిపాడు టీడీపీ అభ్యర్థి వరపుల సత్య ప్రభ రాజా..



శంఖవరం చైతన్యరథం: నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎన్డి ఏ కూటమికి ఓటేయండి అంటూ నాయకులు అభ్యర్థనలు.. మరోపక్క రానున్నది చంద్రన్న పరిపాలనే అంటూ చిందిలేస్తున్న తెలుగు తమ్ముళ్లు.. మూడు రంగులు కలిగిన జెండాలు.. ప్రధాన పార్టీలు ఎన్నికల ప్రచారం వేగవంతంగా కొనసాగింది.. వివరాల్లోకి వెళితే... కాకినాడ జిల్లా శంఖ వరం మండలం కత్తిపూడి గ్రామంలో శంఖవరం మండలం జనసేన అధ్యక్షులు గాబు సుభాష్ ఆధ్వర్యంలో ఎన్డీఏ అభ్యర్థి వరుపుల సత్య ప్రభ రాజా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ముందుగా మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు. భారీ జనసంద్రం మధ్య ఇంటిఇంటికి తిరుగుతూ మేనిఫెస్టో కలిగిన కరపత్రాలు పంచుతూ ప్రచారం మొదలు పెట్టారు. ఈ సందర్భంగా వరుపుల సత్య ప్రభ రాజా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, సంక్షేమం, అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, రైతన్నలకు మేలు జరగాలంటే ఎన్డీఏ కూటమితోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో కాకినాడ జనసేన ఎంపీ అభ్యర్థిగా తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్‌కి గాజు గ్లాస్ గుర్తుపై, అలాగే ప్రత్తిపాడు కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వరుపుల సత్యప్రభకి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పర్వత సురేష్, టిఎన్ఎస్‌యుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెన్న శివ, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ (బాబి) ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, ప్రత్తిపాడు నియోజకవర్గం బిజెపి పార్టీ నాయకులు దొర, గౌత్ లక్ష్మి, పార్లమెంటు కమిటీ మెంబరు కర్ణం సుబ్రమణ్యం, ఎలక్షన్ కమిటీ మెంబర్, శంఖవరం మండలం ఉపాధ్యక్షులు తలపాటి బుజ్జి, తుమ్మల సత్యాంద్ర, కీర్తి కుమార్, ప్రవీణ్, సాయి, దుర్గ కృష్ణార్జున, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు జన సైనికులు బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏ రోజైనా మీ పార్టీ నాయకులను గౌరవించావా..

- ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి పై మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శలు - వైసీపీ నుంచి మరో 80కుటుంబాలు టీడీపీలోకి చేరిక



**రాప్తాడు (చైతన్యరథం):** ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఏ రోజైనా వైసీపీ నాయకుల్ని గౌరవించి ఉంటే.. వారు ఈరోజు పార్టీలో ఉండేవారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ప్రజలతో పాటు సొంత పార్టీ నాయకులను కూడా వేధించారు కాబట్టే.. వారంతా మా పార్టీలోకి వస్తున్నారని అన్నారు. తాజాగా రాప్తాడు నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు చెందిన 80కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. వెంకటాపురం క్యాంప్ కార్యాలయం పరిటాల సునీత సమక్షంలో నసనకోట, కొత్తగాదిగకుంట, మాదాపురం, రామగిరి, తిమ్మాపురం గ్రామాలకు చెందిన 25కుటుంబాలు పార్టీలో చేరాయి. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో అక్కంపల్లి, భోగినేపల్లి, రాప్తాడు గ్రామాలకు చెందిన 40 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పరిటాల సిద్దార్థ అధ్వర్యంలో అనంతపురం క్యాంప్ కార్యాలయంలో కందుకూరు, పూలకుంట గ్రామాలకు చెందిన 15కుటుంబాలు పార్టీలో చేరారు. వీరందరికీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీలో తమకు ఎలాంటి ప్రధాన్యం ఇవ్వలేదని.. పరిటాల సునీత ద్వారానే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమన్న ఉద్దేశ్యంతోనే పార్టీలో చేరినట్టు వారు వివరించారు. మరోవైపు పరిటాల సునీత మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి గెలుపు కోసం పని చేసిన వారు కూడా నేడు ఆయన ఓడిపోవాలని కోరుకుంటున్నారన్నారు. ఇంత వ్యతిరేకత తెచ్చుకున్న నాయకుడు ఎవరూ ఉండరని ఆమె కామెంట్ చేశారు.

## మడకశిరలో సూపర్ సిక్స్ పథకాలతో దూసుకుపోతున్న ప్రచారం

**మడకశిర (చైతన్యరథం):** సూపర్ సిక్స్ పథకాలతో ఎన్నికల ప్రచారం దూసుకుపోతుందని టీడీపి ఇంచార్జి గుండుమల తిప్పేస్వామి, మడకశిర నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి ఎంఎస్ రాజు అన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం గుడిబండ మండలం మోరుబగలు, తాలికేర పంచాయతిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న హిందూపురం ఉమ్మడి ఎంపీ అభ్యర్థి బి కే పార్థసారథి ప్రచారంలో పాల్గొన్ని రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి చంద్రబాబునాయుడును ముఖ్యమంతిగా చేసుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. భవిష్యత్తు గ్యారంటీ పథకాలను వివరించారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అదోగతిపాలైందని.. మరల బాబు వస్తేనే రాష్ట్రాన్ని పుర:నిర్మించుకోగలమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## నియోజకవర్గంలో అన్ని వైపులా పరిటాల కుటుంబం ప్రచారం

- ఓ వైపు చెల్లెలు, ఇంకో వైపు కోడళ్లు, మరోవైపు ఇతర కుటుంబ సభ్యులు
- పరిటాల సునీత గెలుపు లక్ష్యంగా సాగుతున్న కుటుంబ సభ్యులు



**రాప్తాడు (చైతన్యరథం):** ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని వైపులా పరిటాల కుటుంబ సభ్యులు ప్రచారంలో జోరు పెంచారు. ఓ వైపు పరిటాల రవి సోదరి, ఇంకో వైపు కోడళ్లు, మరోవైపు ఇతర కుటుంబ సభ్యులు ప్రచారం నిర్వహిస్తున్నారు. రామగిరి మండలం పేరూరులో పరిటాల రవి పెద్ద కోడలు పరిటాల జ్ఞాన.. అనంతపురం రూరల్ మండలంలోని అక్కంపల్లి పంచాయతీలో పరిటాల రవీంద్ర సోదరి ఉష, చిన్న కోడలు తేజశ్వి తదితరులు ప్రచారం నిర్వహించారు. కురుగుంట పంచాయతీలో పరిటాల శైలజ తదితరులు ప్రచారం నిర్వహిస్తున్నారు. మొత్తం కుటుంబ సభ్యులంతా ఇంటింటికీ వెళ్తా టీడీపీ గెలుపు కోసం కృషి చేస్తున్నారు. బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ.. ముఖ్యంగా మహిళలకు ఈ పథకాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా స్పందన చూస్తుంటే.. కచ్చితంగా టీడీపీ విజయం ఖాయమనిపిస్తోందన్నారు. గత ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేసి తప్పు చేశామని చాలా మంది చెబుతున్నారన్నారు. పరిటాల సునీత తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని వారు స్పష్టంగా చెబుతున్నారన్నారు. టీడీపీ గెలుపు కోసం చాలా మంది స్వచ్ఛందంగా పని చేస్తున్నారన్నారు.

## జిబిసి క్రింద సాగు చేసిన మిర్చి పంటలను కాపాడింది టీడీపీ ప్రభుత్వమే !

### - ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్



**ఉరవకొండ (చైతన్యరథం) :** జిబిసి క్రింద సాగు చేసిన మిర్చి పంటలను కాపాడింది టీడీపీ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ అన్నారు. మండలపరిధి జనార్ధనపల్లి, వేల్పుమడుగు, పెద్ద కొట్టాలపల్లి, వి కొత్తకోట, విడపనకల్, ఆర్. కొట్టాల గ్రామాలలో పయ్యావుల కేశవ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు.

ఆయా గ్రామాలలో పయ్యావుల కేశవ్‌కి మహిళలు హారతులతో స్వాగతం పలికారు కార్యకర్తలు, నాయకులు భారీ జనసందోహం నడుమ కేశవ్ రోడ్ షో నిర్వహించారు.

ఆయన మాట్లాడుతూ.. విడపనకల్ మండలంలో రైతులకు జిబిసి ఆయుపట్టు, దీని క్రింద సాగుచేసిన మిర్చి ఇతర పంటలను టీడీపీ హయాం 2016లో జిబిసి కి సాగునీరు బంద్ అయితే ఆరోజు ప్రభుత్వాన్ని ఒప్పించి గవర్నమెంట్ ఇంజనీర్లు కాదంటే.. ప్రవేట్ ఇంజనీర్లతో సర్వే చేయించి హంద్రీనీవా నీటిని జిబిసి కాలువకు మళ్లించి వేల ఎకరాల మిర్చి పంటలను కాపాడింది టీడీపీ పార్టీనే..

**అసాధ్యమైన పనిని సుసాధ్యం చేసింది.. పయ్యావుల కేశవ్ వే..**

ప్రస్తుతం 2016లోని పరిస్థితి మిర్చి రైతులకు ఈసారి ఏర్పడితే అధికార పార్టీలో ఉన్నా కూడ విశ్వేశ్వరెడ్డి ఒక్క ఎకరానికి కూడ సాగునీరు అందివ్వలేకపోయాడు. దీనితో మిర్చి రైతులు వందల కోట్లు రూపాయలు నష్టపోయారు. పెద్ద కొట్టాలపల్లిలో హంద్రీనీవా కాలువ పనులు చేసి ఉంటే వేల ఎకరాలు సాగులేకి వచ్చేవి అని పేర్కొన్నారు. అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఒక్క గంప కాలువ మట్టి కూడ తీయించలేక పోయింది అన్నారు.జనార్ధన పల్లిలో టీడీపీ ప్రభుత్వంలో 245రేషన్ కార్డులు ఉంటే 84రేషన్ కార్డులు ఈ ప్రభుత్వం తొలగించింది. 99పెన్షన్‌లు వస్తుంటే 33తొలగించారు. ఈ గ్రామంలో స్కూల్స్ కావచ్చు, అంగన్వాడీ కేంద్రం కావచ్చు, సిసి రోడ్లు కావచ్చు, మండల కేంద్రం నుంచి జనార్ధనపల్లికి తారు రోడ్డు కావచ్చు.. విడపనకల్ సత్యసాయి వాటర్ ప్రాజెక్ట్ నుండి వేల్పుమడుగు మీదగా పైప్ లైన్ వేయించింది నేనే అన్నారు. జనార్ధనపల్లికి ఏమి చేసిన కూడ అది పయ్యావుల కేశవ్ తప్ప వేరే ఎవ్వరు చేయలేదని పేర్కొన్నారు.

## నా మీద మీ నమ్మకాన్ని వమ్ము చేయను

- ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో లో అమిలినేని



**అనంతపురం (చైతన్యరథం):** జిల్లా కుందుర్పి మండలం నిజవల్లి ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో నిర్వహిం చారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, గ్రామస్థులు పూలవర్షం కురిపించి ఘజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమిలినేని మాట్లాడుతూ.. నామీద ఈ ప్రాంత ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు అభివృద్ధి చేసి చూపిస్తా, నేను అభివృద్ధి చేయదానికి వచ్చా అంతే తప్ప ఇక్కడ అక్రమాలు, దందాలు చేయడానికి రాలేదు.. ప్రజాస్వామ్య బద్దంగా తెలుగుదేశం పార్టీ పాలన సాగిస్తుంది తప్ప తప్పుడు కేసులు, అక్రమ కేసులతో పనిచేయం. రోడ్లు ఇంత అద్వాన్నంగా ఉన్నాయని నాకు ఈ ప్రాంతంలో తిరుగుతుంటే తెలుస్తోంది.. కచ్చితంగా అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్లు నిర్మించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తా, సూపర్ సిక్స్ పథకం ద్వారా ఇంటింటికి కుళాయి వేయించి తాగడానికి నీరు అందించి సమస్య తొలగిస్తా, గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించి, అలాగే గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కరించి అన్ని రకాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అందుకు మే 13న ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

## వైసీపీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్న అధికారులు

- ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని టీడీపీ నేతల డిమాండ్




**చిత్తూరు (చైతన్యరథం):** ఎన్నికల ప్రవర్తన నియమావళిని కొంతమంది అధికారులు తుంగలో తొక్కి వైసీపీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ వ్యాఖ్యానించారు. సోమవారం ఈ మేరకు చిత్తూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... చిత్తూరులో పనిచేస్తున్న కొంతమంది అధికారులు టీడీపీ నాయకులు, కార్యకర్తలే లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడుతున్నారని అన్నారు. వైసీపీ విచ్చలవిడిగా ఎన్నికల ప్రవర్తన నియమాలను ఉల్లంఘించినా... సభలు సమావేశాలకు, అనుమతి లేకపోయినా విచ్చలవిడిగా నగదు, మద్యం పంపిణీ చేస్తున్న వారివైపు కనీసం కన్నెత్తి చూడటం లేదని, ఇటీవల చిత్తూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి ఇంటిపై కనీసం సెర్చ్ వారెంట్ లేకుండానే తమకు విచక్షణాధికారాలు ఉన్నాయని ఇంట్లోకి బలవంతంగా చొరబడి తనిఖీలు పేరుతో భయానక వాతావరణం సృష్టించారని అన్నారు. పంచనామా రిపోర్టు కూడా సకాలంలో సక్రమంగా రాయకుండా ఇష్టానుసారంగా వ్యవహరించారని అన్నారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ కార్యాలయంపై వైసీపీ నాయకులు దాడి చేస్తే ఇప్పటి వరకు వారిపై చర్యలు తీసుకోలేదని, ఎన్నికల ప్రచారం నిర్వహించి వస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకుల వాహనాల్లో డబ్బు ఉందని, 28వ తేదీ వైసీపీ మూకలు దాడి చేయడం జరిగిందని, ఈ ఘటనలో పోలీసులే తిరిగి టీడీపీ కార్యకర్తలపై కేసులు నమోదు చేయడం దుర్మార్గమన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారిపై ఎన్నికల సంఘం వెంటనే చర్యలు తీసుకోవాలని సప్తగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు.

# ఫేక్ ప్రచారం అవినాష్ నైజం



- నిజం చెబితే తలముక్కలయ్యే శాపంతో బాధపడుతున్న అవినాష్
- తెదేపా అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి రామ్

విజయవాడ (చైతన్యరథం): దేవినేని అవినాష్‌కు నిజం చెబితే తలముక్కలయ్యే శాపం ఉందని, అందువల్లనే అతని జన్మలో నిజాలు మాట్లాడడని, తప్పుడు వీడియోలతో ఫేక్ ప్రచారాలు చేయడం దేవినేని అవినాష్ నైజమని తెదేపా అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి విమర్శించారు. సోమవారం మధ్యాహ్నం అశోక్ నగర్‌లోని తూర్పు తెదేపా కార్యాలయంలో విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కొమ్మారెడ్డి పట్టాభి దేవినేని అవినాష్ విడుదల చేసి ఫేక్ వీడియోను ప్రొజెక్టర్‌పై ప్రదర్శించి అందులోని తప్పులను మీడియా వారికి వివరిస్తూ చూపించారు. ఈఅనంతరం గద్దె రామ్మోహన్ చేసిన అభివృద్ధిపై తయారు చేసిన వీడియోలను అంశాల వారీగా ప్రదర్శించారు. ఈ సమావేశంలో గద్దె అనురాధ, అమ్మిశెట్టి వాసు, పోతంశెట్టి నాగేశ్వరరావులు ఉన్నారు.

ఈ సందర్భంగా కొమ్మారెడ్డి పట్టాభి మాట్లాడుతూ.. అవినాష్ జీవతమంతా తప్పుడు ప్రచారాలు తప్ప నిజం మాట్లాడే దమ్ము అతనికి లేదన్నారు. గతంలో కూడా రిటైనింగ్ వాల్ తానే కట్టించానని అవినాష్ తప్పుడు ప్రచారాలు చేస్తే తాము ఒక వీడియో విడుదల చేసి, ప్రెస్మీట్ పెట్టి ప్రజల్లో ఎండగట్టామని, దాంతో రిటైనింగ్ దాంతో ఇప్పుడు కొత్తగా అభివృద్ధి పేరుతో కొత్త నాటకాలకు తెరలేపారన్నారు. అవినాష్ చెబుతున్నట్లుగా తూర్పు నియోజక వర్గంలో 650 కోట్ల అభివృద్ధి చేయలేదని, 5 సం.రాల వైకాపా పాలనలో తూర్పులో కేవలం రూ.173 కోట్లు మాత్రమే అభివృద్ధికి కేటాయించారని, అందులే కూడా రూ.98 కోట్ల 96 లక్షలకు మాత్రమే పనులు జరిగాయని, మిగిలిని పనులు జరుగుతున్నాయని జగన్ ప్రభుత్వంలో ఆర్.టి.ఐ యాక్ట్ చెప్పిందన్నారు. ఇటీవల అవినాష్ తూర్పులో అభివృద్ధి చేసినట్లు వీడియో ప్రదర్శించారని, ఆ వీడియోలో షూటింగ్ మొత్తం హైదరాబాద్లో గంగోత్రి స్కూల్ ప్రాంతంలో చిత్రీకరించారని, తెలంగాణా ఆటో ఎక్కి విజయవాడ అభివృద్ధి అని చెప్పుకునే స్థితికి అవినాష్ దిగజారిపోయాడన్నారు. తూర్పు ప్రజలు అవినాష్ను చీదరించుకుంటున్నారని దాంతో ప్రజల వద్దకు వెళ్ళి గుంజీలు తీస్తూ, మోకాళ్ళపై నిలబడి ప్రజల కాళ్ళమీదపడి వైకాపా కాదు నన్ను చేసి ఓట్లేయండి అని ఎందుకు పడుతున్నావన్నారు. అవినాష్కు హైదరాబాద్ అంటే ప్రేమని ఎల్.వి. ప్రసాద్ ఐ. ఇనిస్టిట్యూట్ ప్రక్కన అతని తండ్రికి జగన్ తండ్రి రాజేఖర్ రెడ్డి అక్రమం దోచిపెట్టిన కోట్ల విలువైన స్థలమే దానికి కారణమని, అందులో పెద్ద కమర్షియల్ కాంప్లెక్స్ కడుతున్నాడన్నారు. వైకాపా పాలనలో తూర్పు అభివృద్ధి జరగలేదని, కాని అవినాష్ అస్తులు మాత్రం అభివృద్ధి చెందాయని, 2019, 2024 ఎన్నికల అఫిడవిట్లను చూపించారు. కోవిడ్ సమయంలో గుణదల ముఠా ప్రభుత్వ హాస్పటల్లో ఆక్సిజన్ సిలెండర్లు, రెమిడీస్ వేర్ ఇంజెక్షన్లు అమ్ముకున్నారన్నారు. రెండు సంవత్సరాలు జీరో ఐటీ రిటర్న్ వేసి అవినాష్కు వైట్ రేషన్ కార్డు ఇవ్వవచ్చున్నారు. ఏ వ్యాపారం లేని అవినాష్కు ఆస్తులు పెరగడానికి కారణం గుణదల దొడ్డిలో సెటిల్మెంట్లలో రాయించుకున్న ఆస్తులే కారణమన్నారు. యలమంచిలి రవి కాంప్లెక్స్ వద్ద పుచ్చకాయల వ్యాపారి పాకను తగులపెట్టించారన్నారు.

బి.జె.పి నాయకులు పోతంశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. వైకాపా పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమని, వైద్యఆరోగ్యానికి కేంద్రం నిధులు ఇస్తే వాటని నిర్వీర్యం చేశారన్నారు. మంగళగిరికి మోడి ఎయిమ్స్ హాస్పటల్ కట్టిస్తే అందులో రోగులకు మంచినీరు కూడా అందించలేని స్థితిలో జగన్ ఉన్నారన్నారు. గద్దె రామ్మోహన్ చేసిన అభివృద్ధికి అవినాష్ చెబుతున్న అభివృద్ధికి చాలా తేడా ఉందన్నారు. కూటమి అభ్యర్ధి గద్దె రామమోహన్ మళ్ళీ గెలిపించి అభివృద్ధి చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

**ఎన్డీఏ చార్జిషీట్ ఆవిష్కరణ**

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో చేసిన అరాచకాలు, అవినీతి, హత్యా రాజకీయాలపై జగనాసుర రక్తచరిత్ర, అరాచకపాలన అంతం, కూటమి పంతం పేరుతో ఎన్డీఏ కూటమి రూపొందిచిన చార్జిషీట్ బుక్లెట్ను ఈ సందర్భంగా విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి ఉషారాణి, చెన్నుపాటి గాంధీ, సిద్దెం నాగేంద్రరెడ్డి, హరి ప్రసాద్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# టీడీపీ సూపర్ సిక్స్ ముందు వైసీపీ మేనిఫెస్టో విలవిల

- జగన్ మేనిఫెస్టోపై సొంతపార్టీలోనే పెదవి విరుపు
- వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయం సాధించడం ఖాయం
- ఎన్నికల ప్రచారం ముమ్మరం చేసిన విజయవాడ ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ (చైతన్యరథం):** టీడీపీ మినీ మేనిఫెస్టోలో రూపొందించిన సూపర్ సిక్స్ పథకాల ముందు వైసీపీ విడుదల చేసిన మేనిఫెస్టో ఎందుకు పనికిరాదని, జగన్ మేనిఫెస్టోపై సొంత పార్టీ నేతలు పెదవి విరుస్తున్నారని విజయవాడ కూటమి ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్లమెంట్ పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆయన సుడిగాలి పర్యటనలు చేపడుతున్నారు. సోమవారం నందిగామ నియోజకవర్గంలోని వీరులపాడు గ్రామంలో పర్యటించిన ఆయన ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. స్థానిక కూటమి అభ్యర్థి తంగిరాల సౌమ్యతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా టీడీపీ సూపర్ సిక్స్ పథకాల అమలుపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన ఆ పార్టీ మేనిఫెస్టో పట్ల సొంత పార్టీ నేతలే పెదవి విరుస్తున్నారని, ఊరించి ఊరించి ఉసూరుమనిపించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పది పరకా పెంపుతో పాత పథకాలే అమలు జరుగుతాయని చెప్పేందుకు ప్రత్యేక మేనిఫెస్టో ఎందుకని ప్రశ్నించారు. తమ పార్టీ మేనిఫెస్టో కంటే టీడీపీ సూపర్ సిక్స్ పథకాలే బాగున్నాయని ఆ పార్టీ నేతలు బహిరంగంగానే చెప్పుకుంటున్నారని, ఏ ఒక్క అంశంలోనూ టీడీపీ సూపర్ సిక్స్ పథకాలతో వైసీపీ మేనిఫెస్టో పోటీపడలేకపోయిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడం ఖాయమని, నియోజకవర్గంలోని అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తామని కేశినేని శివనాథ్ హామీ ఇచ్చారు.

**వాసవీ క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలకు అండగా ఉంటా**

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టే సేవా కార్యక్రమాలకు తాను అండగా ఉంటానని విజయవాడ ఎన్డీయే కూటమి ఎంపీ అభ్యర్థి కేశినేని శివనాథ్ వ్యాఖ్యానించారు. సోమవారం వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులతో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వాసవీ క్లబ్‌లోని మహిళలు ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానని కేశినేని శివనాథ్ హామీ ఇచ్చారు.

**రాజధాని రైతుల తరుపున పోటం చేస్తా**

రాజధాని కోసం తమ విలువైన భూములను అందించిన రైతుల తరుపున పోరాటం చేసేందుకు తాను ఎప్పటికి సిద్ధంగా ఉంటానని కేశినేని శివనాథ్ వ్యాఖ్యానించారు. విజయవాడ తూర్పు నియోజకవర్గం కూటమి అభ్యర్థి గద్దే రామ్మోహన్‌రావుతో కలిసి రాజధాని రైతులతో సమావేశం నిర్వహించారు. అనంతరం కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... రాజధాని అమరావతిని జగన్ ప్రభుత్వం పురిటిలోనే చంపేసిందని, రాష్ట్రంలో ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేందుకే జగన్ మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తీసుకొచ్చారని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం రాజధాని రైతులు తమ విలువైన 33వేల ఎకరాల భూములను త్యాగం చేశారని, కానీ జగన్ మాత్రం తనస్వార్థ ప్రయోజనాల కోసం అమరావతిని బలిచేస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎంపీగా గెలిపిస్తే అమరావతి రైతులకు అండగా నిలిచి వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తానని శివనాథ్ భరోసా కల్పించారు.



**విజయవాడ ఆటోనగర్ అభివృద్ధికి పాటుపడతా**

అమరావతి నిర్మాణంతో పాటు విజయవాడ ఆటోనగర్ తో పాటు నగరాభివృద్ది జరగాలంటే ఎన్డీయే కూటమి గెలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేశినేని శివనాథ్ వ్యాఖ్యానించారు. విజయవాడ బెంజిసర్కిల్ సెంటర్ నందు గల కృష్ణా డిస్ట్రిక్ లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్‌లో ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గద్దె రామ్మోహన్ పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వం గ్రీన్ ట్యాక్స్ పేరుతో లారీ యజమానుల్ని అనేక ఇబ్బందులకు గురి చేస్తోందని, తాము అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రీన్ ట్యాక్స్ పూర్తిగా తగ్గిస్తామని అన్నారు. కార్మికుల కోసం చంద్రన్న బీమా సౌకర్యాన్ని తిరిగి ప్రారంభిస్తామని, కార్మికులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోతల జగన్ రెడ్డి ఇకనైనా అబద్ధాల ప్రచారం మానుకోవాలి

- చిలకలూరిపేట 17, 25 డివిజన్లలో ప్రత్తిపాటి ఎన్నికల ప్రచారం



**చిలకలూరిపేట (చైతన్యరథం):** కోతల ముఖ్యమంత్రిగా నవ్వులపాలైన జగన్‌రెడ్డి ఇకనైనా తెలుగుదేశం పార్టీపై దుష్ప్రచారం మానుకోవాలని మాజీమంత్రి, చిలకలూరిపేట కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు వ్యాఖ్యానించారు. వైసీపీ మేనిఫెస్టో నిండా అబద్ధాలు, అసత్యాలతోనే నింపేశారని అన్నారు. తెలుగుదేశానికి ఓటేస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని అభాండాలు ప్రచారం చేస్తారు జగన్ అని పుల్లారావు ప్రశ్నించారు. తన కంటే చంద్రబాబు సూపర్ సిక్స్‌తో ప్రజలకు రూ.80వేల కోట్ల అదనపు లబ్ధి అని తన నోటితోనే అంగీకరించిన జగన్... ఇంకా ఎందుకు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారో చెప్పాలన్నారు. సోమవారం చిలకలూరిపేట 17, 25 డివిజన్లలో ప్రత్తిపాటి పుల్లారావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 25వ డివిజన్‌లోని బొందిలిపాలెం పోలేరమ్మ తల్లి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజల నుంచి ఘనస్వాగతం లభించింది. ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడిన ఆయన చిలకలూరిపేట అభివృద్ధే తమ ఆకాంక్ష అని.. నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. సంక్షేమం విషయంలో కావొచ్చు, ముస్లింల రిజర్వేషన్ల విషయంలో కావొచ్చు జగన్ సహా వైకాపా నేతల గోబెల్స్ ప్రచా రం ఎవరూ నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేయని వ్యక్తి, విద్యా దీవెన, వసతి దీవెనల డబ్బులు ఇవ్వని వ్యక్తి, రైతులకు పంటనష్టపరిహార మొత్తాలు కూడా బటన్లు నొక్కేసి మరీ ఇంతవరకు అందించని వ్యక్తి తెలుగుదేశం పార్టీపై నిందలు వేయడం హాస్యాస్పదం అన్నారు ప్రత్తిపాటి. ఇదే సమయంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని వైకాపా నేతలు చేస్తోన్న ప్రలోభాల పంపిణీని అడ్డుకోవాల్సిన అవసరం ఉందని ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేశారు ప్రత్తిపాటి. రాష్ట్రవ్యాప్తంగా పట్టుబడుతున్న వందల కోట్ల నగదు, కోట్లాది రూపాయల మద్యం, తాయిలాల సామాగ్రి మొత్తాన్ని వైకాపా ఖాతాలోనే వేయాలని ఆయన ఈసీని కోరారు. నేరుగా గెలిచే అవకాశం లేదని వైకాపా ఇలా అడ్డదార్లు తొక్కుతోందని, కానీ వాళ్ళు ఎన్ని వేషాలు వేసినా మే 13 న జరబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీదే ఘనవిజయమన్నారు ప్రత్తిపాటి పుల్లారావు.

# జగన్ పాలనలో తరలిపోతున్న ప్రజలు

**- 15వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో గద్దె రామ్మోహన్**

విజయవాడ తూర్పు (చైతన్యరథం) : జగన్మోహన్ రెడ్డి అసమర్థ, అరాచక పాలన వల్ల విజయవాడ నగరంలోని ఎంతో మంది ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నారని, విజయవాడలో టూలెట్ బోర్డులు పెరిగిపోయాయని గద్దె రామ్మోహన్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గద్దె రామ్మోహన్ నేటి సాయంత్రం 15వ డివిజన్ రామలింగేశ్వరనగర్ రఘు రోడ్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ విజయవాడలో 2019 నుంచి 2024 మధ్య ఉపాధి లేక ఎంతో మంది వలస వెళ్లిపోయారని, విజయవాడ నగరంలో సుమారు లక్ష గ్యాస్ కనెక్షలు క్యాన్సిల్ అయ్యాయని గ్యాస్ కంపెనీల వారు చెబుతున్నారన్నారు. జగనుకు పరిపాలన విధానం తెలియక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని, వారంలో ఒక్క రోజు పనులు కోసం రోడ్ల మీద నిలబడి ఎదురు చూడాల్సిన పరిస్థితులు వచ్చాయన్నారు. ప్రజలకు ఉపాధి లేక కొనుగోలు చేసే శక్తి తగ్గిందని ఫలితంగా వ్యాపారస్తుల నుంచి బుట్టలో పళ్ళు అమ్ముకునే వారి వరకు కూడా వ్యాపారాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒక ఆటో డ్రైవర్ వచ్చి మరొక్క సారి జగన్ వస్తే తాము ఆటోలు అమ్ముకుని ఇరత రాష్ట్రాలకు వెళ్ళి పనులు చేసుకుంటామని చెబుతున్నారన్నారు. మే 13వ జరిగే ఎన్నిక రాష్ట్రంలోని అన్ని వర్గాల భవిష్యత్తుపై ఆధారపడి ఉందని, అమరావతిని



నిలుపుకునేందుకు ప్రతి ఒక్కరూ కూడా ఆలోచన చేసి రెండు ఓట్లు కూడా సైకిల్ గుర్తుపై వేసి తనను ఎమ్మెల్యేగా, కేశినేని చిన్నిని ఎం.పిగా గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బొప్పన భవకుమార్, పోతంశెట్టి నాగేశ్వరరావు, వెలగపూడి శంకరబాబు, చిప్పాద నాగేశ్వరరావు, గాదిరెడ్డి అమ్ములు, ముమ్మనేని ప్రసాద్, పఠాన్ హయాత్ఖాన్, చిన్నం ఈశ్వరరావు, శింగంశెట్టి రమేష్, తోట లక్ష్మీప్రసన్న, నిమ్మల హేమా తదితరులు పాల్గొన్నారు.

## గురజాలలో యరపతినేని ఎన్నికల ప్రచారం

**గురజాల (చైతన్యరథం):** పిడుగురాళ్ల మండలం కొనంకి గ్రామంలో గురజాల నియోజకవర్గ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

మొదటగా కోనంకి తండా నందు మహిళలు హారతులతో స్వాగతం పలికారు. అనంతరం కోనంకి గ్రామంలో యువత ఏర్పాటు చేసిన స్వాగత గజమాలతో ప్రచారం మొదలు పెట్టారు. యరపతినేని కోసం గ్రామంలో రోడ్డుకి ఇరువైపులా వేచివున్న ప్రజలకు అభివాదం చేస్తూ.. ఈ ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గురజాల నియోజకవర్గ అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి యరపతినేనిని నరసరావుపేట ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవ రాయలుని గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల ప్రచారంలో "సైకిల్ గుర్తుపై" ఓటు వేసి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని ప్రజలందరికి పిలుపునిచ్చారు.



## వైసీపీ మాయ మాటలు నమ్మే రోజులు పోయాయ్

**- మరో రెండు నెలల్లో ప్రజల వద్దకే పాలన రాబోతుంది**

**- టీడీపీ గుంటూరు జిల్లా ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ**



గుంటూరు (చైతన్యరథం): వైసీపీ మాయ మాటలు నమ్మే రోజులు పోయాయని, మరో రెండు నెలల్లో ప్రజల వద్దకే పాలన రాబోతుందని టీడీపీ గుంటూరు జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ వ్యాఖ్యానించారు. సోమవారం తాడికొండ నియోజకవర్గం, మేడికొండూరు మండలం కొర్రపాడు గ్రామంలోని ఎస్టీ కాలనీలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో గుంటూరు ఎంపీ అభ్యర్థిగా పెమ్మసాని చంద్రశేఖర్, తాడికొండ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా తెనాలి శ్రావణ్ కుమార్ లను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రజలకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. వైసీపీ పాలనలో గిరిజన జాతి మనుగడ కోల్పోయే పరిస్థితి వచ్చిందని, ప్రస్తుత సీఎం తన పాదయాత్రలో అమరావతి రాజధాని అంటూ చిలక పలుకులు పలికి అధికారంలోకి వచ్చిన అనంతరం మూడు రాజధానుల పేరుతో మూడుముక్కలాటలాడి అమరావతిని సర్వనాశనం చేశారని మండిపడ్డారు. జగన్ వికృత చర్యలతో అమరావతి రాజధానికి భూములు ఇచ్చిన రైతులు రోడ్డున పడ్డారని, అక్కడ నివసించే గిరిజనులు, గిరిజన రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. టీడీపీ హయాంలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు పనిచేశారని, జగన్ అధికారంలోకి వచ్చాక దళితులకు చెందాల్సిన 27 పథకాలు పూర్తిగా రద్దు చేశాడని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మేడా రామకృష్ణ కోరారు.

### కూటమి విజయం తథ్యం!

**- జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ**



విజయవాడ తూర్పు (చైతన్యరథం): రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కూటమి విజయం తథ్యం అని, తిరిగి చంద్రబాబు ముఖ్య మంత్రి అవ్వటం ఖాయం అని జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్దె అనురాధ తెలిపారు. సోమవారం సాయంత్రం 2వ డివిజన్ కుమ్మరి బజారు, పాండురంగ స్వామి గుడి ఏరియాలలో తెదేపా, జనసేన, బి.జె.పి బలపరిచిన కూటమి అభ్యర్థులు గద్దె రామ్మోహన్, కేశినేని చిన్నిలను గెలిపించాలని కోరుతూ గద్దె అనురాధ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళి అప్యాయంగా పలుకరిస్తూ చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక అందించే పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ.. రానున్న ఎన్నికలలో మనం అందరం చంద్రబాబుకు అండగా ఉంటే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకువెళుతుందన్నారు. వైకాపా వారు ఓటమి ఖాయమని భావించి రకరకాల కుట్రలకు తెరలేపుతున్నారని, వారి కుట్రలను ప్రజలు తిప్పికొట్టి కూటమి అభ్యర్థులను గెలిపించాలన్నారు.

ఎస్సీ ఎస్టీ, బిసి, మైనారిటీ అనే తేడా లేకుండా అందరికి అన్ని విధాలుగా ఉపయోగపడే అనేక సంక్షేమపథకాలను అందించిన ఘనత కేవలం తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. 2014 నుంచి 2019 వరకు రాష్ట్రం అభివృద్ధి కోసం చంద్రబాబు పడిన కష్టాన్ని, ఒక్క చాన్స్ పేరుతో వచ్చిన జగన్ దుర్వినియోగం చేశారన్నారు. ఎంతో మందికి సొంత నిధులతో ఉపాధి, వైద్యం, విద్యకు సహాయం చూస్తూ సేవకు ప్రతిరూపంగా గద్దె రామ్మోహన్ ఉన్నారన్నారు. పేదల ఆకలి తీర్చేందుకు సొంత డబ్బులతో అన్నా క్యాంటీన్లు నడిపి ఎంతమంది వస్తే అంతమంది కడుపునింపిన వ్యక్తి కేశినేని చిన్ని అన్నారు. రాబోయే ఎన్నికల్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి అఖండ మెజారిటీతో ఎమ్మెల్యేగా గద్దె రామ్మోహన్, ఎం.పిగా కేశినేని చిన్నిలను గెలిపించాలని కోరారు. తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు అనే ఆయుధంతో వైకాపాను రాష్ట్రం నుంచి తరిమికొట్టాలన్నారు.

## డబ్బు అహంకారంతో ఓట్లు కొనాలని చూస్తున్న అవినాష్

**– 3వ డివిజన్ పర్యటనలో జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు**

విజయవాడ తూర్పు (చైతన్యరథం): దేవినేని అవినాషకు డబ్బు అహంకారంతో ఓట్లు కొనడానికి చూస్తున్నారని, డబ్బులకు లొంగకపోతే రౌడీయిజం చేయాలని చూస్తున్నారని అతని ఆటలు ప్రస్తుత కాలంలో చెల్లవని జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు హెచ్చరించారు. సోమవారం ఉదయం 3వ డివిజన్ కరెన్సీనగర్ ఆంజనేయస్వామి గుడిరోడ్లో జనసేన, బి.జె.పి బలపరిచిన తెదేపా అభ్యర్థులు గద్దె రామ్మోహన్, కేశినేని శివనాథ్ విజయాన్ని కాంక్షిస్తూ జనసేన తూర్పు ఇంచార్జీ అమ్మిశెట్టి వాసు స్థానిక తెదేపా, జనసేన, బి.జె.పి శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ.. బాబా సాహెబ్ అంబేద్కర్ ఓటు అనే హక్కును కల్పించారని, దాన్ని కాలరాచేలా దేవినేని అవినాష్ గుణదల దొడ్డికి రమ్మంటూ బెదిరిస్తున్నారన్నారు. ఇదేమీ 1988 సంవత్సరం కాదని 2024 అని అతని బెదిరింపులకు తూర్పు ప్రజలు ఎవరూ బయపడరన్నారు. తన వద్ద అక్రమంగా సంపాధించిన వేల కోట్లు ఉన్నాయనే అహంకారంతో మాట్లాడుతున్నారన్నారు. గద్దె రామమోహన్ గత 15 సంవత్సరాల నుంచి ప్రజలకు సేవ చేస్తూ ఒక సౌమ్యుడిగా ప్రజల మనస్సును దోచుకున్నారన్నారు. ప్రజలకు కూడా గద్దె లాంటి మంచి వ్యక్తిని కాదని రౌడీలకు ఓటు వేయబోమని చెబుతున్నారన్నారు. తాము కూటమి అభ్యర్థుల గెలుపుకోసం ప్రచారం చేస్తుంటే ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఏ ప్రాంతానికి వెళ్ళినా జగన్



ప్రభుత్వంలో ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారన్నారు. ఏ అపార్ట్మెంట్కు వెళ్ళిన 10 పైగా ప్లాట్లు ఖాళీగా ఉన్నాయని, ఏంటని ప్రక్క వారిని అడిగితే జగన్ ప్రభుత్వంలో అభివృద్ధిలేక, ఉపాధి లేక ఇతర రాష్ట్రాలకు వెళ్ళిపోయారని చెప్పారన్నారు. గతంలో విజయవాడ ప్రాంతంలో అద్దెకు ఇల్లు కావాలంటే రెండు మూడు నెలలు తిరిగినా దొరికేవి కావని, ప్రస్తుత జగన్ ప్రభుత్వంలో అన్నీ టూలెట్ బోర్డులే కనబడుతున్నాయన్నారు.

దోమల సమస్య, డ్రైనేజీ సమస్య అధికంగా ఉందని స్థానికులు చెప్పారన్నారు. జగనుకు 151 సీట్లు ఇచ్చి అభివృద్ధి చేయమని ప్రజలు అవకాశం ఇస్తే మూడు సంవత్సరాలు ప్యాలెస్లో పడుకున్నారన్నారు. అమ్మఒడి ఎంతమంది ఉంటే అంతమందికి ఇస్తానని ఒక్కరికే అదికూడా 13 వేలు ఇస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీ.సి, మైనార్టీ కార్పొరేషన్ లోన్లు ఇవ్వడం లేదన్నారు. భవన నిర్మాణ కార్మికుల జీవితాలను నాశనం చేశారన్నారు.

## జగన్‌రెడ్డి అరాచకాన్ని తరిమికొడదాం

**- ప్రజాస్వామ్య పాలనకు శ్రీకారం చుడదాం**

**- వర్ల కుమార్ రాజా సతీమణి వర్ల విశ్రమ ఎన్నికల ప్రచారం**

పామర్రు (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా అడుగులు వేయాల్సిన సమయం ఆసన్నమైందని ఎన్డీఏ కూటమి పామర్రు అభ్యర్థి వర్ల కుమార్ రాజా సతీమణి వర్ల విశ్రమ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి ఆధ్వర్యంలో తొట్లవల్లూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన వర్ల విశ్రమకు వీరంకి వెంకట గురుమూర్తి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ దోపిడీలు పెచ్చుమీరాయని ధ్వజమెత్తారు. దాడులు, దౌర్జన్యాలు, భూ కబ్జాలతో నియోజకవర్గాన్ని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. నియోజకవర్గ అభివృద్ధికి కైలేని మించిన పెద్ద అవరోధం ఏదీ లేదన్నారు. ఈ మేరకు మహిళలతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. గడపగడపకూ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. అధికారంలోకి వచ్చాక ప్రతి మహిళకూ సంక్షేమ పథకాలు అందించి, వారిని ఆర్థికంగా బలోపేతం చేసేలా తోడుగా నిలుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం, ప్రధాన కార్యదర్శి లుక్క రేణుకరావు, తోట్లవల్లూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొరిపర్తి గోపయ్య, ప్రధాన కార్యదర్శి వల్లూరు రాంబాబు, మండల తెలుగు రైతు అధ్యక్షులు నక్కలపూడి మురళి, తట్టుకూరి రమణ, గుత్తా రాము, గ్రామపంచాయతీ సభ్యులు గోలి చిన్ని, వీరంకి నాగర్జున, తోట రామకృష్ణ బుడే, చిరుమామిళ్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# అంకెల గారడీగా వైసీపీ మేనిఫెస్టో

- జగన్‌వి నెరవేర్చలేని హామీలు
- నటనలో జీవించేస్తున్న జగన్‌కు భాస్కర్ అవార్డు ఇవ్వాలి
- మీడియా సమావేశంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): మేనిఫెస్టో ఒక బైబిల్, కురాన్, భగవత్ గీత అని 99 శాతం హామీలు అమలు చేశామని పవిత్ర గ్రంథలను జగన్ అవమానించారని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ - జనసేన - బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక తిలక్ రోడ్డులోని యాక్సిస్ బ్యాంకు పక్క రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన జగన్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. జగన్ ఇటీవల విడుదల చేసిన మ్యానిఫెస్టో ఒక భోగస్... అంకెల మాత్రమేనని విమర్శించారు. పోలవరం, రాజధాని నిర్మాణం,సీపీఎస్ రద్దు, మధ్యపాన నిషేదం, కరెంట్ చార్జీలు పెంపు, ఇలా చెప్పుకుంటూ పోతే 85 శాతం హామీలు వైయస్ఆర్ సీపీ నెరవేర్చలేదన్నారు. ప్రజలను మళ్ళీ మోసం చెయ్యడానికే జగన్ కొత్త మానిఫెస్టో తీసుకువచ్చారని మండిపడ్డారు. టిడిపి ఎటువంటి షరతులు లేకుండా బడికి వెళ్ళే పిల్లలకు ఒక కుటుంబంలో ఎంతమంది ఉంటే అంత మందికి 15 వేలు ఇస్తామన్నారు. 4000 రూపాయిలు పింఛన్లు ఒకే సారి ఇస్తామన్నారు. అదే కూటమి చిత్తశుదన్నారు. షరతులు లేని సంక్షేమం కూటమి లక్షమన్నారు. దుల్ హన్ పథకం అమలకి వైయస్ఆర్ సిపి ఆంక్షలు విధించిందన్నారు. వైయస్ఆర్‌సిపి పాలన శాశ్వతం కాదన్నారు. అన్న క్యాంటీన్లను మూసివేసి పేదల ఆకలి కడుపులపై కొట్టిందని దుయ్యబట్టారు. విదేశీ విద్య, ఎస్సీ కార్పొరేషన్ నిధులను దారి మళ్లించిందన్నారు. సంక్షేమం పేరుతో రూపాయి ఇచ్చి వంద రూపాయిలు వైయస్ఆర్ సిపి దోచుకుందని ఆరోపించారు. తిరుమల పింక్ డిమాండ్ ఏమైంది, తిరుమలలో అన్యమత ప్రచారం అడ్డుకోవడం వైఎస్సార్‌సీపీ విఫలమైందని, డిపాజిట్లు ఏమైపోతున్నయో తెలియటం లేదదని విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆదిరెడ్డి శ్రీనివాస్ సమాధానంగా చెప్పారు. ప్రతీ జిల్లాకి ఒక విమానాశ్రయం హామీ ఏమైందని ప్రశ్నించారు. ఇలా అబద్ధాలు చెప్పే వైయస్ఆర్ సిపి అధికారంలోకి వచ్చిందన్నారు. గులకరాయి ఘటనలో ఏపీ జగన్‌కు ఆస్కార్ అవార్డుకు బదులుగా భాస్కర్ అవార్డు ఇవ్వాలని.. సకల కళ కోవిదుడు కమల హాసన్ కంటే బాగా నటించారన్నారు. కోడికత్తి కేసు ఘటన జరిగింది... బాబాయ్ వివేకా హత్య జరిగింది... ఇప్పుడు గులకరాయి ఘటన జరిగిందని, ఆయనతో పాటు మరో ఇద్దరికీ ఆ రాయి తగిలింది పాపం.... మరి బ్యాండేజీ తీశాకా జగన్ నుదిటపై గాయమైన ఆనవాళ్లు ఎక్కడా కనబడవేంటని ప్రశ్నించారు. నాడు అధికారం కోసం కోడికత్తితో దాడి చేయించుకుని దానికి అయిన చిన్న గాయంతో సింపతితో అధికారంలోకి వచ్చాడు జగన్.. మళ్లీ ఇప్పుడు ఒక గులకరాయితో అదే కోడికత్తి డ్రామాకు తెరలేపాదని దుయ్యబట్టారు. వైసీపీ అధినేత, ముఖ్యమంత్రి జగన్ ప్రకటించిన నవరత్నాలు ప్లస్ మేనిఫెస్టో కాదు... జగన్ రాజీనామా పత్రమన్నారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా వారి భవిష్యత్ తో ఆడుకున్నారని, తాము అధికారంలోకి రాగానే అంగన్వాడీ కార్యకర్తలు, హోంగార్డులకు జీతాలు పెంచుతామని, మెగా డిఎస్సీ ప్రకటిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను జగన్ బానిసలుగా చూశారని, మద్యం దుకాణాల వద్ద టీచర్లను కాపలాపెట్టారని, ఐదేళ్లలో ఒక్క రహదారైనా వేశారా? బటన్ అందరూ నొక్కుతారు.. బటన్ నొక్కడానికి సీఎం కావాలా? రూ.14లక్షల కోట్లు అప్పు తెచ్చి సైకో జగన్ చేతులెత్తేశారని ఆరోపించారు. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన దుర్మార్గుడు జగన్ అని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ అయినా ఇచ్చిందాని ప్రశ్నించారు. జగన్ చేసిన ఘోరాలు చెప్పుకొంటూ పోతే ఐదేళ్లైనా సరిపోదు. సమర్థవంతమైన నాయకుడంటే పరిశ్రమలు తీసుకురావాలని, రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలోకి వచ్చేది ఎన్డీయే ప్రభుత్వమేనని అన్నారు.

## జగన్ మేనిఫెస్టో అబద్ధాల పుట్ట.. మళ్లీ మోసం చేయడానికి సిద్ధం!

- పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం



ముమ్మిడివరం (చైతన్యరథం): నవరత్నాలు నవ మోసాలు.. జగన్ ప్రకటించిన వైసీపీ మేనిఫెస్టో అబద్ధాలపుట్ట అని, 99 శాతం అమలు చేశామంటూ ప్రజలను మోసగిస్తున్నాడని పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. ముమ్మిడివరం నియోజకవర్గం అగ్రహారం గ్రామంలో వైసీపీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరిన రెడ్డి సుబ్రహ్మణ్యం స్వగృహం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.... కూటమి అభ్యర్థుల విజయం కొరకు ముమ్మిడివరం ప్రజానీకం అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, జిల్లా పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి పాల్గొని వైసీపీ నుంచి రెడ్డి సుబ్రహ్మణ్యంతో పాటు సుమారు 50 మందిని తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక వైసీపీ నేత రెడ్డి సుబ్రహ్మణ్యంని ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకై చైతన్య రథంపై అగ్రహారం గ్రామంలో ప్రచారం నిర్వహించి ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు)పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రెడ్డి అనంత కుమారి కోరారు.

ఈ సందర్భంగా ప్రచారంలో పాల్గొన్న పొలిట్ బ్యూరో సభ్యులు, స్టార్ క్యాంపెనర్ రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు కలిగే ప్రయోజనాలను ప్రజానీకానికి తెలియజేసారు. నవరత్నాలు నవ మోసాలు.. జగన్ ప్రకటించిన వైసీపీ మేనిఫెస్టో అబద్ధాలపుట్ట అని, 99 శాతం అమలు చేశామంటూ ప్రజలను మోసగిస్తున్నాడన్నారు. మళ్లీ మోసపోతే జగన్ రాష్ట్రాన్ని అమ్మేస్తాడన్నారు. సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని, మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి తీసుకురావాలని నియోజకవర్గంలోని ప్రజలకు పిలుపునిచ్చారు. మన కూటమి ప్రభుత్వం రాగానే పింఛన్ రూ.4 వేలు పెంచి ఏప్రిల్ నుంచే ఇస్తామని, జూలై నెలలో రూ.7000 పింఛన్ ఇస్తామని బాబు ప్రకటించారని తెలియజేశారు. రాజకీయ పిచ్చి కోసం గత నెలలో వృద్ధులను మండుటెండల్లో రోడ్లపైకి తీసుకొచ్చి 34 మంది వృద్ధులు చనిపోవడానికి కారణమయ్యారన్నారు.

ఆడబిడ్డలకు నెలనెలా రూ.1,500 చొప్పున ఐదేళ్లలో రూ.95 వేలిస్తాం. తల్లికి వందనం కింద బడిలో చదివే పిల్లలందరికీ రూ.15 వేల చొప్పున ఇస్తాం. ఇంట్లో నలుగురు పిల్లలు ఉంటే రూ.60 వేలు వస్తుందని తెలియజేశారు. దీపం పథకంలో మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షలు వడ్డీ లేని రుణాలు ఇస్తామని అన్నారు.

## పేద ప్రజలందరికి సొంతింటి కల నిజం చేస్తాం

- ప్రజల ఆశయాలకు ఆసరాగా, వారి బతుకులకు భరోసాగా సూపర్ సిక్స్ పథకాలు
- నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడమే మొదటి ప్రాధాన్యత
- ఎన్నికల ప్రచారంలో స్పష్టం చేసిన గన్నవరం నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు



గన్నవరం (చైతన్యరథం) : సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో గన్నవరం నియోజకవర్గం జనసేన, బిజెపి బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు ఎన్నికల ప్రచారంలో వేగం పెంచారు. ఆయన కోడూరుపాడు, శోభనాద్రిపురం, నారాయణ పురం గ్రామాల్లో స్థానిక నాయకులతో కలసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపీ బలపరచిన జనసేన పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరి పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారం నిమిత్తం కోడూరుపాడు గ్రామానికి వచ్చిన యార్లగడ్డ వెంకట్రావుకు, వల్లభనేని బాలశౌరికి అడుగడుగున ప్రజలు బ్రహ్మరథం పట్టారు. పూల వర్షం కురిపిస్తూ మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరయ్యారు. శోభనాద్రి పురం గ్రామంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కోడురుపాడు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న యార్లగడ్డ వెంకట్రావు సమక్షంలో ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వైసీపీ పార్టీ కార్యకర్తలు సురేష్ నాగులపల్లి, నాగులపల్లి హరి నారాయణ, బండి అచ్చియ్య, బండి మాణిక్యాలరావు, బండి అనిల్ కుమార్, బడిగి దుర్గారావు, నాగులపల్లి శ్రీను, నారాయణపురం గ్రామానికి చెందిన చౌటుపల్లి వినోద్ తదితరులు టిడిపిలో చేరగా వారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నిజం చేయడమే తెలుగుదేశం పార్టీ విధానమని, అధికారంలోకి రాగానే హౌసింగ్ ఫర్ ఆల్ అనే విధానంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు. గన్నవరం నియోజకవర్గంలోని 15 వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలను అందజేస్తామని ఇప్పటికే ఎన్నికల మేనిఫేస్టోలో ప్రకటించామని ఆయన తెలిపారు. ప్రతి ఏటా జనవరి 1 న జాబ్ క్యాలెండర్ అంటూ హామీ ఇచ్చిన వైసీపీ జాబ్ లెస్ క్యాలెండర్ ప్రకటించి నిరుద్యోగ యువతను మోసం చేసిందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేక, రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక, స్వయం ఉపాధికి ఉపయోగపడే సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి నిరుద్యోగ యువత భవితను ప్రశ్నార్థకంగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించి యవత సర్వతోముఖాభివృద్ధికి నిర్విరామంగా కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

## సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని పిలుపు : శ్రీరాం తాతయ్య

- తొర్రగుడిపాడులో ఎన్నికల ప్రచారం
- శ్రీరాం తాతయ్య సమక్షంలో టీడీపీలోకి చేరికలు



జగ్గయ్యపేట (చైతన్యరథం): సైకిల్ గుర్తు పై ఓటు వేయాలని కోరుతూ తొర్రగుడిపాడు గ్రామంలో టిడిపి జాతీయ కోశాధికారి, జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి,బిజెపి,జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట నియోజకవర్గం నందిగామ మండలం తొర్రగుడిపాడు గ్రామంలో పర్యటించిన శ్రీరాం తాతయ్య టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు మే 13న జరిగే ఎన్నికల్లో జగ్గయ్యపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న నాకు ( శ్రీరాం రాజగోపాల్ తాతయ్య) మరియు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న కేశినేని శివనాద్ (చిన్ని)కి ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంలో పంచాయతీ ఎన్నికలలో వైయస్సార్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన చావా సురేష్‌తో పాటు చెరుకూరి రమేష్, సూర్యదేవర కోటేశ్వరరావు, చేకూరి నరసింహారావు, చేకూరి పూర్ణచంద్ర రావు, చెరుకూరి అన్వేశ్వర రావు, అధికార వైఎస్ఆర్ పార్టీని వీడి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సమక్షంలోటీడీపీలో చేరారు. వీరికి తాతయ్య పార్టీ కండువాలు వేసి సాధరంగా ఆహ్వానించారు. కొన తమాత్మకూరు జడ్పీ హెచ్ఎస్ స్కూల్ లో చదువుకొని టెన్త్ క్లాస్లో 542 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచిన తొర్రగుడిపాడు గ్రామానికి చెందిన సూర్యదేవర లక్ష్మిని శ్రీరాం తాతయ్య శాలువాతో సన్మానించి, అభినందించారు.

# ప్రధాని మోదీపై అనర్హతా పిటిషన్ను త్రోసిపుచ్చిన ఢిల్లీ హైకోర్ట్

**న్యూఢిల్లీ:** ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పై ఆరేళ్ల పాటు అనర్హత వేటు వేయాలంటూ దాఖలైన ఓ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు సోమవారంనాడు తోసిపుచ్చింది. పిటిషన్ ఏమాత్రం విచారణకు అర్హమైనది కాదంటూ తీర్పునిచ్చింది. ప్రధాన మంత్రి ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని ఫిలిబిత్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ 'భగవంతుడు, ఆరాధానా స్థలాలు' పేరుతో ఓట్లు అడిగారని, ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించడం కిందకే వస్తుందని పిటిషనర్ వాదించారు. అయితే, ఈ వాదనలో పసలేదని, విచారణకు యోగ్యం కాదని జస్టిస్ సచిన్ దత్తా ధర్మాసనం తన తీర్పులో స్పష్టం చేసింది. పిటిషనర్ అభ్యర్థన ఇంకా ఎన్నికల కమిషన్ పరిశీలనలో ఉన్నప్పుడు కోర్టును ఆశ్రయించడం సరికాదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఎంసీసీ ఉల్లంఘనకు పాల్పడినట్టు ముందుగానే పిటిషనర్ ఒక నిర్ణయానికి రావడం పూర్తిగా అనుచితమని కోర్టు అభిప్రాయ పడింది. ఏవిధంగా చూసినా పిటిషన్ విచారణకు యోగ్యంగా లేదని కోర్టు స్పష్టం చేస్తూ పిటిషన్‌ను తోసిపుచ్చింది.



**వీధి వ్యాపారిని కలిసిన మోదీ**

ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ తాజాగా ఓ వీధి వ్యాపారితో ముచ్చటించారు. కర్ణాటక లోని సిరసి పర్యటనకు వెళ్లిన ప్రధాని... అక్కడ స్థానికంగా పండ్లు విక్రయించుకునే మోహిని గౌడ అనే మహిళతో మాట్లాడారు. స్వచ్ఛభారత్ కోసం ఆమె చేస్తున్న పనిని కొనియాడారు. మోహిని స్వస్థలం ఉత్తర కన్నడ జిల్లా అంకోలాకు చెందిన హాలక్కి ప్రాంతం. అంకోలా బస్టాండ్‌లో ఆమె బుట్టలో పండ్లు విక్రయించుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. అందరిలాగా కవర్లలో కాకుండా ఆకుల్లో పండ్లను అమ్ముతున్నారు. కొందరు ప్రయాణికులు పండ్లను కొని తిన్న తర్వాత ఆకులను అక్కడే పడేసి వెళ్లిపోవడం మోహిని చాలాసార్లు గమనించారు.

ఎవరికో చెప్పడం ఎందుకని భావించిన ఆమె ఆ వ్యర్థాలను తానే సేకరించి చెత్త బుట్టలో వేయడం మొదలుపెట్టారు. చెట్ల నుంచి రాలిన ఆకులనూ ఊడ్చి పడేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ఆదర్శ్ హెగ్డే అనే వ్యక్తి ఆమె చేస్తున్న పనిని చూసి వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు. అది కాస్తా వైరల్‌గా మారింది. ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా కూడా ఆ వీడియోను రీపోస్ట్ చేస్తూ మోహినిని ప్రశంసించారు. దేశాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న నిశ్శబ్ద హీరోలు వీరేనంటూ కొనియాడారు. ఎలాంటి స్వార్థం లేకుండా, ఏ ఫలితాన్నీ ఆశించకుండా ఆమె చేస్తున్న ఈ పని నెటిజన్ల దృష్టిని ఆకర్షించింది. మోహిని గురించి తెలుసుకున్న ప్రధాని మోదీ గురువారం సిరిసి పర్యటన సమయంలో ఆమెను హెలిప్యాడ్ వద్ద కలిశారు. స్వచ్ఛ భారత్ కోసం ఆమె చేస్తున్న కృషి నేటితరానికి స్ఫూర్తి దాయకం అని కొనియాడారు. ఈ వీడియోను ఆదర్ఫ్ హెగ్డే 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీకి మరో షాక్... నామినేషన్ ఉపసంహరించుకున్న ఇండోర్ అభ్యర్థి



**ఇండోర్:** లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీకి మరో గట్టి దెబ్బ తగిలింది. ఇండోర్ కాంగ్రెస్ అభ్యర్థి అక్షయ్ కాంతి బమ్ తన నామినేషన్‌ను సోమవారంనాడు ఉపసంహరించుకున్నారు. నామినేషన్ ఉపసంహరణ కోసం బీజేపీ ఎమ్మెల్యే రమేష్ మండోలాతో కలిసి ఆయన కలెక్టర్ కార్యాలయానికి వెళ్లడం కాంగ్రెస్ పార్టీని కలవరపాటుకు గురిచేసింది. ఇండోర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి బీజేపీ సిట్టింగ్ ఎంపీ శంకర్ లాల్వానిపై బమ్‌ను కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిగా నిలబెట్టింది. మే 13న ఈ నియోజకవర్గంలో పోలింగ్ జరగాల్సి ఉంది.

**బీజేపీలోకి విజయవర్గీయ ఆహ్వానం**

కాంగ్రెస్ పార్టీ నామినేషన్‌ను బమ్ ఉపసంహరించున్నట్టు రిటర్నింగ్ అధికారి ధ్రువీకరించారు. ఈ నేపథ్యంలో బీజేపీలోకి బమ్‌ను స్వాగతిస్తున్నామంటూ బీజేపీ సీనియర్ నేత, రాష్ట్ర మంత్రి కైలాష్ విజయవర్గీయ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షుడు వీడీ శర్మ సారథ్యంలో అక్షయ్ బాంత్ బమ్‌ను బీజేపీలోకి ఆహ్వానిస్తున్నామంటూ ఆయన పోస్ట్ చేశారు. మరోవైపు, మధ్యప్రదేశ్ మాజీ మంత్రి, విదిశ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి శివరాజ్ సింగ్ చౌహాన్ సైతం కాంగ్రెస్ పార్టీకి చురకలు వేశారు. అభ్యర్థులు సైతం పార్టీలో ఇమడలేని పరిస్థితి గ్రాండ్ ఓల్డ్ పార్టీ (కాంగ్రెస్)లో ఉందని ఆయన విమర్శించారు.

**ఇండోర్ ఎన్నికలు..** మే 13న ఇండోర్‌తో సహా రాష్ట్రంలోని 7 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో లోక్‌సభ ఎన్నికలు జరుగను న్నాయి. మధ్యప్రదేశ్ లో నాలుగు విడతల్లో లోక్‌సభ ఎన్నికలు జరుగు తున్నాయి. ఏప్రిల్ 19, ఏప్రిల్ 26న మొదటి, రెండో విడ త ఎన్నికలు జరుగగా, తదుపరి రెండు విడతలు మే 7, మే 13న జరుగనున్నాయి. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. పార్ల మెంటరీ ప్రాతినిధ్యం ప్రకారం 29 లోక్‌సభ స్థానాలతో మధ్య ప్రదేశ్ 6వ అతి పెద్ద రాష్ట్రంగా ఉంది. వీటిలో ఎస్సీ, ఎస్టీ అభ్య ర్థులకు 10 సీట్లు రిజర్వ్ కాగా, తక్కిన 19 అన్-రిజర్వ్‌డ్ సీట్లు.

# జైల్లో కేజ్రీవాల్‌ను చూసేందుకు భార్యకు అనుమతి నిరాకరణ



**ఢిల్లీ:** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్య మంత్రి అరవింద్ కేజ్రీవాల్. తిహాడ్ జైల్లో జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. సోమ వారం ఆయనను కలిసి మాట్లాడేందుకు సీఎం సతీమణి సునీత అనుమతి కోరారు. అయితే ఇందుకు అధికారులు అంగీకరించలేదని ఆమ్ ఆద్మీ పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇప్పటికే ఆప్ నేత ఆతిశీకి అనుమతినిచ్చిన నేపథ్యంలో సునీత అభ్యర్థనను తిరస్కరించామని జైలు అధికారులు చెప్పారని సదరు వర్గాలు పేర్కొన్నాయి. ఢిల్లీ మంత్రి ఆతిశీ సోమవారం సీఎంతో మాట్లాడనున్నారు. ఇక్క పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ మంగళవారం తిహాడ్ జైలుకు వెళ్లి కేజ్రీవాల్‌ను కలవనున్నారు. దీంతో మంగళవారం తర్వాతే సునీతను అనుమతించనున్నట్లు జైలు అధికారిక వర్గాలు చెబుతున్నాయి. అయితే, నిబంధనల ప్రకారం వారంలో రెండుసార్లు మాత్రమే ములాఖత్‌కు అనుమతి ఉంది. దీంతో భర్తను చూసేందుకు సునీతకు వచ్చేవారమే అనుమతి లభించనుంది. అయితే, జైల్లో ఉన్న వ్యక్తితో ఒకేసారి ఇద్దరు వ్యక్తులు మాట్లాడే వీలుందని, అయినప్పటికీ తిహాడ్ అధికారులు సునీతను అనుమతించడం లేదని ఆప్ నేతలు ఆరోపిస్తున్నారు. ఇటీవల భగవంత్ మాన్... కేజ్రీవాల్‌ను కలిసినప్పుడు పంజాబ్ సీఎం వెంట ఆప్ జనరల్ సెక్రటరీ సందీప్ పాథక్ ఉన్న విషయాన్ని గుర్తుచేశారు. ఉద్దేశపూర్వకంగానే సునీతను జైలు అధికారులు అనుమతించడం లేదని దుయ్యబట్టారు. ఈ కేసులో మార్చి 1న కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 1 నుంచి ఆయన తిహాడ్ జైల్లో ఉన్నారు. లోక్‌సభ ఎన్నికల వేళ ఈ పరిణామాలు ఆమ్ ఆద్మీ పార్టీకి ఇబ్బందికరంగా మారాయి. ఈ క్రమంలోనే భర్త అరెస్టు నేపథ్యంలో సునీత ప్రచారంలోకి దిగారు. ఢిల్లీలో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు.

# తెలంగాణా సీఎం రేవంత్‌కు ఢిల్లీ పోలీసుల నోటీసులు

**– కలకలం రేపుతున్న అమిత్ షా నకిలీ వీడియో**



**అమరావతి,చైతన్యరథం:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సోమవారం ఢిల్లీ పోలీసులు సమన్లు పంపారు. కేంద్ర మంత్రి అమిత్‌షాకు సంబంధించిన ఫేక్ వీడియోల కేసులో రేవంత్‌కు సమన్లు పంపిన పోలీసులు, మే 1న విచారణకు రావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ఉపయోగించిన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్‌ను సైతం విచారణకు తీసుకురావాలని సమన్లలో పేర్కొన్నారు. హోం మంత్రిత్వ శాఖ, బీజేపీ పార్టీ ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు ఆదివారం కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రేవంత్‌కు పోలీసులు సమన్లు పంపడం చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీ పోలీసుల ప్రత్యేక బృందం ఐటీ చట్టంలోని నిబంధనల ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఇదిలా ఉండగా.. అమిత్ షా ఇటీవల తెలంగాణ పర్యటించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ప్రసంగిస్తూ బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగ విరుద్ధమైన ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీకు చెందిన ఆ హక్కులను తిరిగి వారికే ఇచ్చేస్తామని హామీ ఇచ్చారు. అయితే, షా ప్రసంగాన్ని పలువురు వక్రీకరించి.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పినట్టు ఎడిట్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. దీనిపై బీజేపీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. మరోవైపు ఫేక్ వీడియోపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సైతం స్పందించింది. ఈ మేరకు నకిలీ వీడియోలపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. హోంశాఖ ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపింది.

# దేవెగౌడ మనవడి రాసలీలలు...వెయ్యికి పైగా వీడియోలు



**బెంగళూరు:** మాజీ ప్రధాని దేవెగౌడ మనవడి రాసలీలు దేశ వ్యాప్తంగా పెను దుమారాన్ని రేపుతున్నాయి. మాజీ సీఎం కుమార స్వామి సోదరుడి కుమారుడు ప్రజ్వల్ రేవణ్ణకు సంబంధించిన పోలీసుల విచారణలో వెయ్యికిపైగా అమ్మాయిలతో శృంగారంలో పాల్గొన్న వీడియోలు బయటపడ్డాయి. యువతులను లొంగదీసుకుని లైంగిక కోరికలు తీర్చుకోవడమే టార్గెట్‌గా ఎంతో మంది మహిళల జీవితాలను నాశనం చేశాడని బాధితులు ఆరోపిస్తున్నారు. వారి ఆరోపణలకు బలం చేకూరుస్తూ వీడియోలు బయటపడటం జేడీఎస్‌లో కలకలం రేపుతోంది. మాజీ మంత్రి హెచ్‌డీ రేవణ్ణ, ఎంపీ ప్రజ్వల్‌పై లైంగిక దౌర్జన్యం కేసు నమోదు చేసిన బాధిత మహిళ (47) వారికి బంధువే కావడం సంచలనం సృష్టిస్తోంది. ప్రజ్వల్ తల్లి భవానీకి బాధితురాలు స్వయానా మేనత్త కుమార్తె కావడం గమనార్హం. రేవణ్ణ మంత్రిగా ఉన్నప్పుడు ఆమెకు పాల కేంద్రంలో, వసతి గృహంలో పని కల్పించాడు. ఆ తరువాత 2015లో ఆమెను వారి ఇంట్లో పనికి చేర్పించారు. రేవణ్ణ నివాసంలో ఆరుగురు మహిళలు, యువతులు పని చేసేవారు. ఇంట్లో చేరిన కొన్నాళ్లకే తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలు వాపోయింది. స్టోర్ రూంకి పిలిపించుకుని అసభ్యంగా ప్రవర్తించేవాడని.. స్నానం చేయించాలని చెప్పి బాత్‌రూంకి తీసుకెళ్లి లైంగికంగా వేధించేవాడని ఆమె ఆరోపించింది.తననే కాకుండా తన కుమార్తెనూ ప్రజ్వల్ వదల్లేదని.. అతనికి భయపడి ఫోన్ నంబర్ బ్లాక్ చేసిందని వివరించింది. కొన్నాళ్లకు తాను పని మానేసి బయటకి వచ్చేశానని.. వీడియోలు బయటకు రావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో మాట్లాడుతున్నానని బాధితురాలు వాపోయింది.

**వీడియోలు తీసి బెదిరింపులు..**

ప్రజ్వల్ వీడియోలు తీసి వాటి ఆధారంగా అమ్మాయిలను లోబరుచుకునేవాడని కొందరు ఆరోపిస్తున్నారు. అలా ఏకంగా 3 వేలకుపైగా వీడియోలు తీశాడని.. వెయ్యి మందికిపైగా మహిళలపై అత్యాచారానికి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

**సిట్ ఏర్పాటు..**

జేడీఎస్ ఎంపీ రాసలీల ఆరోపణలపై కర్ణాటక ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. ఏడీజీపీ బీకే సింగ్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేశామని రాష్ట్ర హోం మంత్రి పరమేశ్వర్ ఆదివారం ప్రకటించారు. కాగా.. అశ్లీల వీడియోల అంశం హల్‌చల్ చేస్తున్న సమయంలోనే ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌కు వెళ్లిపోవడం మరిన్ని అనుమానాలకు దారితీస్తోంది. అయితే సిట్ దర్యాప్తులో భాగంగా ఆయన్ని వెనక్కి తీసుకువచ్చి విచారిస్తామని పరమేశ్వర్ తెలిపారు.

మరోవైపు.. ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు సంబంధించి పలు వీడియోలు ప్రస్తుతం రాష్ట్రమంతటా వైరల్‌గా మారాయి. ప్రజ్వల్ రేవణ్ణ పలువురు మహిళలతో అశ్లీలంగా ఉన్న వీడియోలు వెలుగులోకి వచ్చాయి. దీంతో బాధిత మహిళలు న్యాయం చేయాలని టీవీ చానళ్లు, మహిళా కమిషన్‌ను ఆశ్రయిస్తున్నారు. ప్రజ్వల్ అశ్లీల వీడియోలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నాగలక్ష్మి చౌదరి సీఎంకు లేఖ రాశారు. ఈ విషయమై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బెంగళూరులో మాట్లాడుతూ.. ప్రజ్వల్ దేశం విడిచి పారిపోవడం సిగ్గుచేటన్నారు. కాగా.. తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు కావాలని మార్ఫింగ్ వీడియోలను ప్రచారం చేశారని ప్రజ్వల్ రేవణ్ణ ఆరోపించారు.


ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్
మీ భూములు కొట్టేసే నల్లచట్టం
ఆస్తి మనదా ?
లేక జగన్ రెడ్డి,
భారతి రెడ్డిదా ?
ప్రజా వ్యతిరేక క్రొత్త చట్టము
ACT 27 OF 2023
AP LAND TITLING ACT 2022
ఆస్తి మనది - దాని పై జగన్ బొమ్మతో సర్వే రాళ్లు
ఆస్తి నీది - పట్టా పై జగన్ బొమ్మ
ఆస్తి నీది - ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో ఇంటి
ఒరిజినల్ డాక్యుమెంట్ లు జగన్ దగ్గర
ల్యాండ్ 'టైటిలింగ్ యాక్ట్'
మీ భూములు కొట్టేసే నల్ల చట్టం